నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 06, జనవరి 2023 16 పేజీలు








## నేడు హుజూర్‌నగర్‌కు మంత్రి కేటీఆర్ రాక

ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యేలు

భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

2లో...



ఛాయిస్ పెంచాలంటున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ఆందోళన చెందుతున్న విద్యార్థులు

రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాలి

## టెన్త్ మోడల్ ప్రశ్నాపత్రంపై.. విమర్శలు

**నడిగూడెం, ప్రభాతవార్త :** 2023 ఏప్రిల్‌లో 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ పరీక్షలను 11 పేపర్ల నుండి ఆరు పేపర్లకు కుదించిన సంగతి తెలిసిందే. పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం మోడల్ పేపర్స్‌ను పరీక్షల విభాగం వెబ్‌సైట్‌లో ఉంచారు. మోడల్ పేపర్స్‌ను చూసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. ఛాయిస్ తగ్గించడం, మోడల్ ప్రశ్నాపత్రం కూర్పు పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉత్తీర్ణతా శాతం తగ్గడం ఖాయమని అభిప్రాయపడుతున్నారు.

2020 మార్చిలో రెండు పరీక్షలు పూర్తి అవగానే కరోనా కారణంగా మిగిలిన పరీక్షలు వాయిదా వేశారు. పరిస్థితులు అనుకూలించక పోవడంతో ఇంటర్నల్ మార్కుల ఆధారంగా విద్యార్థులను పాస్ చేశారు. 2020-21 విద్యా సంవత్సరంలో పరీక్షలు నిర్వహించ కుండానే విద్యార్థులను పాస్ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 2021-22 విద్యా సంవత్సరంలో 70 శాతం సిలబస్‌తో 2లో...



2లో...

## దేశ భవిష్యత్తు కోసమే బీఆర్‌ఎస్ ఏర్పాటు

### మంత్రి జగదీశ్‌రెడ్డి

**చిట్యాల, 5జనవరి, ప్రభాతవార్త :** తెలంగాణ మాదిరిగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలంటే కేసీఆర్ వల్లనే అవుతుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం చిట్యాల మున్సిపాలిటీలో 3కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసినసభలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. మోడి ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రైతన్నలకు బావులవద్ద మోటర్లు భిగించేది లేదని చెప్పిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని ప్రధాని మోడి సొంత రాష్ట్రంలో రైతులకు కేవలం 6శాతం విద్యుత్ ఉత్పత్తి ఇస్తూ దానికికూడా బిల్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు.



2లో...

## ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి

### -రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**మిర్యాలగూడ క్రైం, జనవరి 5 ప్రభాతవార్త**

ప్రజా సమస్యలపై గ్రామస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం పట్టణంలోని టిఎన్‌ఆర్‌గార్డెన్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి ముఖ్యనాయకుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ గ్రామస్థాయిలో సిపిఎం పార్టీని బలోపేతం చేయాలన్నారు.




## పదవ తరగతి మోడల్ ప్రశ్నాపత్రంపై సర్వత్రా విమర్శలు

(మొదటి పేజీ తరువాయి..)

50 శాతం ఛాయిస్ ఇచ్చి పరీక్షలను 2022 మేలో నిర్వహించగా విద్యార్థులు పెద్దగా ఒత్తిడికి గురి కాలేదు. స్వేచ్ఛగా, నిర్భయంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులు అయ్యారు. ఈ ఏడాది నిర్వహించే పరీక్షల మోడల్ పేపర్స్ చూస్తే విద్యార్థులు అయోమయం చెందడంతో పాటు ఒత్తిడికి గురవుతున్నారు. మోడల్ పేపర్స్‌ను చూస్తే రెండు, మూడు మార్కుల ప్రశ్నలన్నీ రాయాల్సి ఉంటుంది. ఛాయిస్ ఇవ్వలేదు. విద్యార్థులు ఏ ఒక్క ప్రశ్నకు జవాబు రాయకపోయినా మార్కులు కోల్పోవాల్సి వస్తుంది. వ్యాసరూప ప్రశ్నలు సెక్షన్ ప్రకారం కాకుండా గ్రూప్ మాదిరి ఛాయిస్ ఇవ్వడం విద్యార్థులకు ఇబ్బంది కలిగించనుంది. ఒక్క గ్రూప్‌లో రెండు ప్రశ్నల చొప్పున ఆరు గ్రూప్‌లుగా తయారు చేసి రెండు ప్రశ్నల్లో ఒక్క ప్రశ్నకు సమాధానం రాయాలని నిర్ణయించారు. రెండింటిలో ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం రాయకపోయినా విద్యార్థులు నష్టపోవడం ఖాయం. మూడు గంటల సమయంలో వ్యాసరూప ప్రశ్నలు, రెండు, మూడు మార్కుల ప్రశ్నల జవాబులు రాయాలంటే సమయం సరిపోదంటున్నారు. సైన్స్ సబ్జెక్టును ఒకే రోజు కాకుండా ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒకరోజు, బయాలజీ మరొక రోజు నిర్వహించాలంటున్నారు. మార్పులు చేయకపోతే ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నష్టపోతారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. 2, 3 మార్కుల ప్రశ్నలకు కనీసం 30 శాతం ఛాయిస్ ఇవ్వాలని కోరుతున్నారు. రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహిస్తేనే విద్యార్థుల ఇబ్బందులు తొలగుతాయని చాయిస్ ఇవ్వకపోతే పదవ తరగతి పరీక్షలు విద్యార్థులకు కఠినంగా మారుతాయని తద్వారా ఉత్తీర్ణతా శాతం తగ్గే అవకాశాలు ఉంటాయని ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్ఎస్‌సి బోర్డు అధికారులు పరీక్షా విధానంపై పునరాలోచన చేసి విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోరుతున్నారు. రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాలని ఛాయిస్ పెంచాలని, వ్యాసరూప ప్రశ్నలను కుదించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రభుత్వం ఈ విషయమై పునరాలోచన చేస్తుందని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

**ఛాయిస్ పెంచకపోతే ఉత్తీర్ణతా శాతం తగ్గుతుంది: ఆర్. రామనర్సయ్య, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్**

2, 3 మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ లేకపోవడంతో ఉత్తీర్ణతా శాతం తగ్గుతుంది. వ్యాసరూప ప్రశ్నల సంఖ్య తగ్గించాలి. వరుసగా పరీక్షలు నిర్వహించడం విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుంది. కరోనా అనంతరం పాఠశాలలు పూర్తి స్థాయిలో నడిచినప్పటికీ విద్యార్థుల్లో పఠనాసక్తి, సామర్థ్యాలు పూర్తి స్థాయిలో పెరగలేదు. ప్రశ్నలు కూడా సులభతరంగా ఉండేటట్లు చూడాలి. సైన్స్ పరీక్షను ఒకటే రోజు కాకుండా రెండు రోజులు నిర్వహించాలి. మోడల్ ప్రశ్నాపత్రం విషయమై విద్యాశాఖ మంత్రి, ఉన్నతాధికారులకు విన్నవించగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## మహిళా ఉపాధ్యాయులకు పురస్కారాలు

**భువనగిరి టౌన్, జనవరి 05 ప్రభాతవార్త :**

మాతా సావిత్రిబాయి పూలె 192వ జయంతి సందర్భంగా ఎస్సి,ఎస్టి ఉపాధ్యాయ సంఘం, యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పురస్కారాలు అందజేశారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా నక్రేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లింగయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌లాంటి మహనీయుల వల్లనే సమాజంలో అసమానతలు తొలగిపోయాయని, భారత రాజ్యాంగం ద్వారా సమానత సాధించి పెట్టారన్నారు. రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందించుటకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయడంలో ఎస్సి,ఎస్టి ఉపాధ్యాయ సంఘాల పాత్ర ఎంతో ఉందని, సమాజం సమాజిక న్యాయ సాధనలో సంఘం ముందుండాలని కోరారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం హర్షనీయమని ఎస్సి ఎస్టి ఉపాధ్యాయ సంఘాన్ని అభినందించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులను గౌరవించి సమాజంలో మంచి విలువలు పెంచాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షులు



కొంపల్లి బిక్షపతి, గౌరవాధ్యక్షులు బండారు రవివర్ధన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగటి వెంకటేశ్, జిల్లా సహాధ్యక్షులు శ్రీనివాసులు, కనకయ్య, జిల్లా కార్యదర్శులు రమేష్, నరాల కృష్ణ, గంటెపాక స్వామి, జిల్లా కోశాధికారి కృష్ణయ్య, కక్కు, పాల్వాయి వెంకన్న, మేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో కంటి వెలుగును విజయవంతం చేయాలి

- ప్రతీ గ్రామంలో, మున్సిపల్ వార్డుల్లో కంటి పరీక్షల క్యాంపులు
- క్యాంపులు నిర్వహణ షెడ్యూల్ ముందుగానే పంపిణీ చేయాలి
- ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగు విజయవంతం చేయాలి : మంత్రి పువ్వాడ అజయ్

**కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశించారు. ఈ నెల 18వ తేదీ నుంచి వంద రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంపై కొత్తగూడెం క్లబ్‌లో కలెక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, అదనపు కలెక్టర్లు, డీఎంహెచ్‌వోలు, ఇతర శాఖల అధికారులతో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి కంటి వెలుగు యాప్‌తో కూడిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన నుంచి రూపుదిద్దుకున్న అద్భుత కార్యక్రమం కంటి వెలుగు అని కొనియాడారు. కంటిచూపు ఎంత ముఖ్యమో ప్రతీ ఒక్కరికీ తెలిసిందే అని, మానవతా దృక్పథంతో కూడిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో నూటికి నూరుశాతం విజయవంతం చేసేందుకు అంకితభావంతో కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులందరినీ భాగస్వాములు చేయాలన్నారు. మొదటి విడతలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా గిన్నిస్ రికార్డులో నమోదయ్యే తరహాలో ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో కోటి 54 లక్షల మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 50 లక్షల మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం అరుదైన చరిత్ర సృష్టించిందని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 18 నుంచి జరిగే మలి విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 481 గ్రామాల్లో 48 టీమ్‌ల ద్వారా 7.90 లక్షల మందికి చికిత్స అందించనున్నామని, అందుకు తగు ఏర్పాట్లు చేశామని, సిబ్బందికి పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషనం, కలెక్టర్ అనుదీప్, మున్సిపల్ చైర్మన్లు కాపు సీతాలక్ష్మీ, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో శిరీష, డీసీహెచ్ఎస్ రవిబాబు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## నేడు హుజూర్‌నగర్‌కు కెటిఆర్ రాక

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 5 ప్రభాతవార్త**

నేడు హుజూర్‌నగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి ఐటి, పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ రానున్నారు. ఈ సందర్భంగా పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఎస్ఐ హాస్పటల్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతోపాటు రూ.75 కోట్లతో వేసిన రోడ్లను ప్రారంభించడంతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేసినట్లు తెలిపారు. ఆయనతోపాటు విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు, నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. నియోజకవర్గంనుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి కెటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**భారీ బందోబస్త్ ఏర్పాటు చేసిన పోలీసులు ..**

మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా హుజూర్‌నగర్‌లో పోలీసులు భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ బందోబస్త్ ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. అనంతరం సిబ్బంది విధులనిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఆయన వెంట డిఎస్‌పిలు వెంకటేశ్వర్‌రెడ్డి, నాగభూషణం, రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిఐ రామలింగారెడ్డి, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు కోసమే బిఆర్ఎస్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్ని అడ్డంకులు వచ్చిన తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుకు వెళుతున్నారని తెలిపారు. దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించి దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్‌పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సారధ్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, నియోజకవర్గ అభివృద్ధి తప్ప మరో ధ్యాసలేదని కొనియాడారు. చిట్యాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంలో చిరుమర్తి పాత్ర ఎనలేనిదని, ఆయన చొరవతోనే ఐటిపాములలిప్ట్ ,మూసి ప్రాజెక్టు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. దేశంలో గుణాత్మక మార్పు రావాలంటే కేసిఆర్ పదంకావాలని, దేశయావత్ కెసిఆర్ నాయకత్వం కోరుకుంటుందని ఎమ్మెల్యే చిరుమర్తి అన్నారు.పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకుంటున్నట్లు ,ఇప్పటికే 20కోట్ల నిధులతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పనిచేసే నాయకుడికి అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, జిల్లా గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైరమన్ రేగట్టె మల్లి ఖార్జున్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, జెడ్‌పిటిసి సుకంరి ధనమ్మ యాదగిరి , ఎంపిపి కొలను సునీత వెంకటేష్; కౌన్సిలర్లు జిట్ట పద్మ బొందయ్య, సిలివేరు మౌనిక శేఖర్; కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)



గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. బిజెపి ఎత్తుగడలను గ్రామస్థాయిలో ఆవిష్కరించి ప్రజలను చైతన్యపర్చాలని కోరారు. రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వచ్చిందని, పార్టీలన్నీ ప్రజల మద్దతు కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీకి ఆదరణ పెరిగిందని, అన్ని వర్గాల ప్రజలు కమ్యూనిస్టు పార్టీల వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. దీని అవకాశంగా భవిష్యత్‌లో ఉద్యమాలు నిర్మించాలని కోరారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీ ప్రతిష్టను పెంచాలన్నారు. ఫిబ్రవరిలో మిర్యాలగూడ జరిగే గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ జగదీష్, గిరిజన సంఘం రాష్ట్రకార్యదర్శి శ్రీరాంనాయక్, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్, శశిధర్‌రెడ్డి, మంగారెడ్డి, అయూబ్, పరుశురాములు, వినోద్‌నాయక్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజె మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

## ..... జిల్లా అధ్యక్షుడు జయశంకర్ గౌడ్



కొండమల్లేపల్లి,5జనవరి,ప్రభాతవార్త: ఈ నెల 8వ తేదీన హైద్రాబాద్‌లో జరిగే టియుడబ్ల్యూజె 143 రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని గురువారం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని పాల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు జయశంకర్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 8న జరిగే మహాసభలకు దేవరకొండ నియోజకవర్గం నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిస్కారానికి అల్లం నారాయణ నాయకత్వంలో టియుడబ్ల్యూజె ముందుందని అన్నారు. టియుడబ్ల్యూజె అధ్యక్షుడుగా ఎన్నికైన మొదటిసారి నియోజకవర్గం విచ్చేసిన సందర్భంగా ఆయననను డివిజన్ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె143 రాష్ట్ర నాయకులు మామి ప్రసాద్, జిల్లా నాయకులు సుదీర్‌కుమార్, వెన్నెముల రమేష్‌బాబు, మదనాచారి, డివిజన్ నాయకులు కొమ్మినేని ఆంజేయులు యాదవ్, సయ్యద్ పాషా, నంద్యాల వెంకటేశ్వర్లు, బూడిత శ్రీనివాస్ యాదవ్; సింగం నారాయణ,శిరసవాడ శ్రీను, లింగం,మేడిపల్లి జంగయ్య, దర్శనం విష్ణు, వర్కాల పాండు, మోహినొద్దిన్ పాల్గొన్నారు.

# కాషాయ జెండా ఎగరటం ఖాయం

## ..... చేసేరి రవీందర్



చిట్యాల,5జనవరి,ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికలోలన కాషాయ జెండా ఎగరటం ఖాయమని బిజెపి నియోజకవర్గ నాయకుడు చేపూరి రవీందర్ అన్నారు గురువారం చిట్యాల పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను అధ్యక్షతన పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రగతిభవన్‌మీద కాషాయ జెండా ఎగురవేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, కార్యకర్తలు , నాయకులు ప్రజలవద్దకు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలనుతీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పట్టణ ఇన్చార్జ్ జిల్లా ధళిత మోర్చా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ మాట్లాడుతూ జనవరి 7న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వర్చవల్ సమావేశానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఏడుదల మల్లేష్, రాష్ట్ర ధళిత మోర్చా కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మలింగ, కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, కోళ్ల స్వామి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జిట్టా కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు పాల రవివర్మ, కొండ నరేష్, ధళిత మోర్చ పట్టణ అధ్యక్షుడు జోగు శేఖర్, కార్యదర్శి విష్ణు, ఇమ్మడి విజయ్ , సంగిశెట్టి నర్సింహా, సతీష్,అభినవ్, పాల శివ తదితరులు పాల్గొన్నారు.

# స్కీముల ప్రైవేటీకరణ ఆపాలి

## ...... దండెంపల్లి సత్తయ్య



తిప్పర్తి,5జనవరి,ప్రభాతవార్త: స్కీముల ప్రైవేటీకరణ ఆపాలని, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఆశ,అంగన్వాడీ మద్యాహ్న భోజనం ఫీల్డ్ అసిస్టెంట్ తదితర పథకాలలో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం తిప్పర్తి మండలంలో ఆశా , మద్యాహ్నభోజన కార్మికులను కలిసి కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మందికి పైగా పనిచేస్తున్న కార్మికులలో అత్యధికంగా మహిళలు ,బడుగు బలహీన వర్గాలవారు ఉన్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న వీరి పట్ల ప్రభుత్వం ఎలాంటి ఎలాంటి సంక్షేమ పథకాలు, వేతనాలు అమలు చేయడంలేదని ఆరోపించారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి,కనీస వేతనం 26వేలుగా నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ జనవరి 6న అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల ముందు జరిగే నిరసన కార్యక్రమాలలో స్కీంవర్కలందరూపాల్గొని జయప్రదం చేయాలని సత్తయ్య పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో సైటియుమండల కన్వీనర్ భీమగాని గణేష్, ఆశావర్కర్ సీనియర్ మండల అధ్యక్షురాలుపార్వతమ్మ, మద్యాహ్నభోజన వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు యాదమ్మ , వివద స్కూలలో పనిచేస్తున్న కార్మికులు సైదమ్మ, పూలమ్మ, రాజేశ్వరి, పుష్పలత, రూతమ్మ, సత్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యువజనోత్సవాలు



తిప్పర్తి,5జనవరి,ప్రభాతవార్త: నల్లగొండ పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ బాలుర ఒకేషన్ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం జరిగియువజన, క్రీడల శాఖ జిల్లా స్థాయి యువజనోత్స వాలులలో స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ యువత నిర్థిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుని ఆ లక్ష్యం దిశగా వివేకానందుడు చూపిన మార్గంలో నడవాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు వ్యస నాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని , సంకల్పంతో ముందుకు వెళ్లాలని అన్నారు.అనంతరం గెలుపొందిన కళా కారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, నరేంద్రకుమార్, గోపాల్‌రెడ్డి, తీగల జాన్‌శాస్త్రీ,,మక్బూల్ అహ్మద్,బోయినపల్లి శ్రీనివాస్, సమీర్ , బోనగిరి దేవేందర్, గంజి రాజేందర్,సిరిగిరి సురేష్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ పట్టా పొందిన శ్రీనివాస్

## .....ఘనంగా సన్మానించిన చాకలి ఐలమ్మమ సంఘం



చండూరు,5జనవరి,ప్రభాతవార్త: ప్రభుత్వ డిగ్రీ కళాశాల చండూరులో కామర్స్ అద్యాపకుడిగా పనిచేస్తున్న ఐతరాజు శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా రచయిత, చాకలి ఐలమ్మ సంఘం ఫౌండేషన్ చైర్మన్ నాగిళ్ల శంకరయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. నల్లగొండ జిల్లాలోని సూక్ష్మ, చిన్న మద్యతరహా సమస్యలు అనే అంశంపై ప్రొఫెసర్ చిన్నప్ప పర్యవేక్షణలో పరిశోధన చేశారు.2009నుండి వివిద కళాశాలల్లో కాంట్రాక్టుపై అద్యాపకుడిగా పనిచేస్తున్న శ్రీనివాసులును బిఆర్ఎస్ పార్టీ మున్ని పాలిటి టౌన్ అధ్యక్షుడు భూతరాజు దశరథ, దొడ్డి కొమరయ్య సంఘం ఆధ్వర్యంలో దోటి నాగరాజు సన్మానించారు.ఈ కార్యక్రమంలో చాఐస మండల అధ్యక్షుడు ఎన్. శంకర్, భూతరాజు శ్రీశైలం, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.నరసింహ, లెక్చరర్స్ డా.సిహెచ్.వెంకట్‌రెడ్డి, కె. బాల సైదులు, కె.పద్మజ, జూపల్లి జ్యోతి పర్వతాలు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తా సుఖేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పెన్షనర్స్ అసోసియేషన్ సంఘం



నల్లగొండ కల్చరల్,5జనవరి,ప్రభాతవార్త: నూతన సంవత్సరం సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందం రెడ్డిని గురువారం పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సుఖేందర్ చేతులమీదుగా పెన్షనర్స్ 2023 డైరీని ఆవిష్కంచారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదిర్శ జెల్లా శ్రీశైలం, అధ్యక్షుడు మోహన్‌రావు, అంజనేయులు, ముత్యాల కృష్ణయ్య,సంయుక్త కార్యదర్శులు సంతోషిరెడ్డి, కలగోని యాదగిరి, ప్రచార కార్యదర్శులు మందడి శంకర్‌రెడ్డి, చక్రపాణి, గోపాల్‌రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల వైద్యాధికారిగా రాజు



చండూరు ,5జనవరి,ప్రభాతవార్త: చండూరు మండల వైద్యాది కారిగా మాసరాజు బాధ్యతలు స్వీకరించారు. ఇతని స్వగ్రామం చండూరు మున్సిపల్ కేంద్రం.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన సేవలను ప్రజలు విని యోగించుకోవలని కోరారు.

# విద్యావంతుల ఓటు జలగంకే

అనంతగిరి, జనవరి 05 ప్రభాతవార్త: ఉత్తరాదిలో ప్రాబల్యం కలిగిన ఒక జాతీయ పార్టీకి చెందిన సర్వే సంస్థ కోదాడ నియోజకవర్గంలో నిర్వహించిన సర్వేలో అధిక శాతం విద్యావంతులు జలగం సుధీర్‌కే తమ మద్దతు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సుమారు 60 వేల మంది ఉన్నత విద్యావంతులను పరిగణనలోకి తీసుకుని 3 వేల మంది శాంపిల్‌తో 100 గ్రామాల్లో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో సర్వే నిర్వహించగా 72 శాతం మంది జలగం సుధీర్‌కు మద్దతు తెలిపారు. ఈ సంస్థ నిర్వహించిన సర్వే రిపోర్టు ఇప్పటికే సదరు జాతీయ పార్టీకి చేరగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రితో సమావేశంకు అందుబాటులో ఉండాల్సిందిగా జలగం సుధీర్‌కు సమాచారం అందింది. 2001 నుండి టిఆర్ఎస్‌లో ఇంటూ ఇష్యూ బేస్డ్ పాలిటిక్స్ చేస్తున్న జలగం మాత్రం కెసిఆర్ నాయకత్వం మీద పూర్తి విశా ్వసం ఉందంటూ కోదాడ ప్రజానీకానికి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు.

# మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న మండల నాయకులు



మునగాల, జనవరి 05 ప్రభాతవార్త: మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కాపు నాయకులు కోలా ఆంజనేయులు, రాయల సతీష్, దళ్వాయి సందీప్, మందపల్లి పిచ్చయ్య, కొలిశెట్టి యాదగిరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి రమేష్ కోలా ఆంజనేయులును సన్మానించారు.

## బస్టాప్‌లో బస్‌పాస్ కౌంటర్ ప్రారంభం

*నకిరేకల్,5జనవరి,ప్రభాతవార్త:*



టిఎస్ఆర్‌టిసి డిపో వారు ఏర్పాటుచేసిన బస్‌పాస్ కౌంటర్‌ను గురువారం నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సూర్యాపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ వెంకటమ్మ విచ్చేసి ఆర్‌టిసి సేవలను వివరించారు.ప్రతి సోమవారం , బుధవారం, గురువారం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు మంత్లి సీజన్ టికెట్స్, స్టూడెంట్ బస్‌పాస్‌లు, దివ్యాంగుల రెన్యూవల్, నూతన పాస్‌లు ఇవ్వడం జరగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మగుడి ఛైర్మన్ నడికుడి వెంకటేశ్వర్లు, కంట్రోలర్ ఎంఎ మున్నాస్ మజీద్, కార్గో ఏజెంట్ నగేష్ పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ

**.... ఎస్‌బిఐ**

*నల్లగొండ ప్రతినిధి,5జనవరి,ప్రభాతవార్త:*

నల్లగొండ ,సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాల నిరుద్యోగ గ్రామీణ మహిళలకు టైలరింగ్ , బ్యూటిపార్లర్ కోర్సులలో ఉచిత శిక్షణతోపాటు భోజన వసతి సౌకర్యం కలిపిస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ ఇండియా గ్రామీణ ఉపాథి శిక్షణ సంస్థ డైరెక్టర్ రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు. 18నుండి 45 సంవత్సరాలలోపు వారు 10వ తరగతి పాసైన నిరుద్యోగ గ్రామీణ మహిళలు ఇందుకు అర్హులని, ఈ నెల 8వ తేదీవరకు ఎస్‌బిఐ ఆర్సెటి రాంనగర్,నల్లగొండ నందు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ మెయిన్స్‌కు ఉచిత శిక్షణ

**..... బిసి స్టడీ సర్కిల్**

*నల్లగొండ ప్రతినిధి,5జనవరి,ప్రభాతవార్త:*

నల్లగొండ ,సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాల అర్హులైన బిసి, ఎస్టీ ఎస్సీ,ఎస్‌టి,ఇతరులు ఎస్ఐ, కానిస్టేబుల్ మెయిన్స్‌కు ఉచిత శిక్షణకు ధరఖాస్తు చేసుకోవచ్చని టిఎస్‌బిసి ఉపాధి నైపుణ్య అభివృద్ధి శిక్షణ సంచాలకులు కె. విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజికల్ టెస్ట్ క్వాలిఫై అయినవారు మాత్రమే ఇందుకు అర్హులని వారు పేర్కొన్నారు. అర్హత కల అభ్యర్థులు తమ ఒరిజినల్, జీరాక్స్ సర్టిఫికెట్‌లతో టిఆర్ బిసి స్టడీ సర్కిల్ నందు సంప్రదించాలని కోరారు.

## పోరాడాల చరిత్ర కమ్యూనిస్టులదే

*డిండి, జనవరి 5 ప్రభాతవార్త*




పోరాటాల చరిత్ర కమ్యూనిస్టులదేనని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు తూమ్ బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోనబోయినపల్లిలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 98వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు జంపుల మల్లయ్య జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక,కర్షక పోరాటాలను నిర్వహించిన పార్టీ సిపిఐ అని, దున్నేవాడికే భూమి కావాలని పోరాటం చేసి సాధించిన ఘనత తమ పార్టీకే దక్కిందన్నారు.ఈకార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, మండల కార్యవర్గసభ్యులు హనుమండ్ల కేశవులు, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, పురుషోత్తం, పెద్దయ్య, గడిగ బాలింగి, బాలయ్య, ఆంజనేయులు, నాగరాజు, సత్యనారాయణ, శ్రీనయ్య, బాలయ్య పాల్గొన్నారు.

## క్రీడా మైదానాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపిడిఓ పోరెండ్ల సునీత**

*కట్టంగూర్, జనవరి 5 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేయనున్న క్రీడా ప్రాంగణాలను యువత, విద్యార్థులు, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ ఎంపిడిఓ పోరెండ్ల సునీత పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఆమె మండలంలోని కురుమర్తి, చెర్వుఅన్నారం, బొల్లేపల్లి, మల్లారం గ్రామాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు మార్కింగ్ చేశారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ శారీరక ఉల్లాసంతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడా మైదానాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ కడియం రాంమోహన్, టిఎ భూషన్, ఈసి శ్రీధర్, ఆయా గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా లక్ష్మీతిరుపతినాయక్

*డిండి, జనవరి 5 ప్రభాతవార్త*



లంబాడీల ఐక్యవేదిక (లైవ్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా(మహిళా విభాగంలో) మండలంలోని ప్రతాప్‌నగర్ సర్పంచి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీతిరుపతినాయక్ నియమితులయ్యారు.ఈమేరకు ఆమెను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్‌జాదవ్, రాష్ట్ర సమన్వయకర్త గుగులోత్ రమేష్ ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా లక్ష్మీతిరుపతినాయక్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నా గిరిజన జాతి అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. గిరిజనుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈసందర్భంగా తన నియమాకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్‌జాదవ్, రాష్ట్ర సమన్వయకర్త గుగులోతు రమేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజలకు అండగా ఆరాధ్య ఫౌండేషన్

**చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్**

*తుంగతుర్తి, జనవరి 05, ప్రభాతవార్త:*

ఎలాంటి ఆసరా లేని నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తామని, తెలంగాణ ఉద్యమకారులు, సమాజ సేవకులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజులు తెలిపారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన తప్పెట్ల ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా ఉండటానికి ఇల్లు కూడా లేని కుటుంబ దీనస్థితిని ప్రజా జ్యోతి మండల రిపోర్టర్ కొండగడుపుల ఎల్లయ్య, ఫౌండేషన్ తుంగతుర్తి మండల ఇన్చార్జ్ పోతరాజు సురేష్ ద్వారా తాడోజు వాణి, శ్రీకాంత్ రాజులకు తెలిపారు. విషయం తెలుసుకున్న శ్రీకాంత్ రాజ్ స్పందించి గురువారం స్వయంగా మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు కుటుంబాన్ని ఆదుకున్న శ్రీకాంత్‌రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తప్పెట్ల చిన్న ముత్తయ్య, కొండగడుపుల వీరస్వామి, వెంకటేశ్వర్లు, వెంకటనర్సు, వేణు, పరుశరాములు, వెంకన్న, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు వీరబోయిన శ్రీను, వెంకన్న, అంబటి ప్రసన్నకుమార్, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*నాగారం, జనవరి 05, ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వర్ధమానుకోట ఎంపీటీసీ 2 వడ్డే పరశురాములు అన్నారు. గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల ఏడవ తారీఖున అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. దళిత బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈదుల కిరణ్‌కుమార్, గ్రామస్తులు ఈదుల అరుణ్, ఈదుల రమేష్, జయమ్మ, కడియం రమేష్, శేఖర్, మల్లేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

*అర్వపల్లి, జనవరి 05, ప్రభాతవార్త:*



రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని తుంగతుర్తి నియోజకవర్గం పాలక్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జరిగిన భారతీయ జనతా పార్టీ జాజిరెడ్డిగూడెం మండల ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ పార్టీని పోలింగ్ బూత్ స్థాయి నుండి పార్టీ అభివృద్ధి చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా, నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్, మండల అద్యక్షులు పగిల్ల శంకర్, మొల్కపురి చిరంజీవి, ప్రధాన కార్యదర్శిలు పాక వీరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్‌పీ మండల అధ్యక్షుడిగా పాల్వాయి జగదీష్

*నూతనకల్, జనవరి 05, ప్రభాతవార్త:*



బహుజన సమాజ్ పార్టీ మండల అద్యక్షునిగా పరిధిలోని ఎంకేపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి జగదీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చింతకుంట్ల చింతయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల ఉపాధ్యక్షుడుగా బోల్క సందీప్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా నామల అంజి కోశాదికారిగా మంద సైదులు ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా వారికి నియామక పత్రం అందజేశారు.

# జర్నలిస్ట్‌ల సమస్యలు మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకు వెళ్తా : సైదిరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 5 ప్రభాతవార్త*

అర్హులైన జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అనా న్నరు. గురువారం స్థానిక ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో టియుడబ్ల్యుజె- 143 యూనియన్ అనుబంధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాజర్నలిస్ట్‌లు నేడు మంత్రి కెటిఆర్ హుజూర్‌నగర్ నియోజవర ్గంలో పర్యటిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైది రెడ్డిని కలిసి అర్హులైన జర్నలిస్ట్‌లకు ఇండ్లస్థలాలు,



అక్రిడేషన్, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని జర్నలిస్ట్‌ల సమస్యలు వివరించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్పందించి మాట్లాడుతూ .అర్హులైన జర్నలిస్ట్‌లందరికీ ఇండ్ల స్థ లాలు మంజూరు చేయిస్తానని, జర్నలిస్ట్‌లు ఎదుర్కొంటున్న సమస యలను మంత్రి కెటిఆర్‌తో చర్చించి పరిష్కారం ది శగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్లు ్యజె -143 యూనియన్ అనుబంధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్‌లు దొంతగాని రాజా రమేష్, దుగ్గి ఉషశ్రీ, పండ్ల నాగరాజు, బెక్కం శ్రీనివాస్, వట్టికూటిమహేష్, దుగ్గి విజయ్, శివభిక్షం, కడియాల కిరణ్, హజార్, నాగప్రవీణ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు లింగం మధు, పాలెల్లి నరేష్, దొంతగాని రమేష్, ఆదినారాయణ, బత్తిని శోభన్, మిద్దె రాకేష్, మిరా ్యల శ్రీనివాస్, సైదానాయక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు బిజెపివైపు మొగ్గు

*నేరేడుచర్లటౌన్ జనవరి 5 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారంతా భారతీయ జనతాపార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని బిజెపి హుజూర్‌నగర్ నియోజకవర్గ పాలక్ దాసరి మల్లేశం అన్నారు. ఆయన గురువారం నేరేడుచర్లలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డితో కలిసి పాల్గొన్న సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు బిజెపిని అధికారంలోకి తీసుకు రావ డానికి కీలకపాత్ర పోషించబోతునా ్నరని అన్నారు. టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా చేసి తెలం గాణ ప్రజల ఆత్మగౌరవాన్ని వంచించిన కెసిఆర్ కుటుంబ పాలనను గద్దె దింపి గడీల పాలన నుంచి విముక్తి కోసం బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి బూత్‌స్థాయి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. మొదట శ్యా మ్ ప్రసాద్ ముఖరీ ్జ, దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, పోకల వెంక టేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వర్లు, బిజెపి మండల,పట్టణ అధ ్యక్షులు పొర్దనబోయిన విజయ్‌కుమార్, సంకల మద్ది సత్యనారాయణరెడ్డి, బిజెపి నాయకులు గున్‌రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఉరిమళ్ల రామ్మూర్తి, పల్లెపంగవీరబాబు, అం బటి లెనిన్, కొణతం నాగిరెడ్డి, పగిడి శ్రీనివాస్, మంద లాజర్, కరణం



సత ్యనారాయణ, ఉప్పెల్లి ప్రవీణ్, చింత లచెర్వు సతీష్, కొప్పుల ఉపేం దర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, బండ్ల సైదులు, తాళ్ల నరేం దర్‌రెడ్డి, కాలువ సైదులు, కాంపెల్లి నారాయణరెడ ్డి, పరమేష్‌రెడ్డి, మెట్టు మధుసూద న్‌రెడ్డి, మల్లిరెడ్డి వెంకటరెడ్డి, వెంకటయ్య, శక్తికేంద్ర ఇంఛార్జ్‌లు, బూత్ కమిటి అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్టీలో సమస్యలు పరిష్కరించాలని వినతి

*తిరుమలగిరి జనవరి 5 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపాల్టీ కమీషనర్ దండు శ్రీను కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశా రు. కాంగ్రెస్ పార్టీ మండల అ ధ్యక్షుడు వై.నరేష్ మాటా ్లడుతూ నూతనంగా ఏర్పడిన తిరుమలగిరి మున్సిపాల్టీలో అన్ని వార్డులలో మురికి కాలు వల నిర్మాణం లేకపోవడం వలన వీధులనీ ్న బురదమయంగా మారి అపరిశుభ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. వెంటనే మురికి కాలువలు, సిసి



రోడ్ల నిరా ్మణాలు చేపట్టాలని, పట్టణకేంద్రంలో కోతులు, పందులు, కుక్కలు జనావాసంలో స్వైర విహారం చేయడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. ఉన్నతాధికారు లతో సమీక్షించి తక్షణమే వీటి బారినుండి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. వార్డులలో వీధిలైట్లు లేకపోవడం వలన బాటసారులు ఇబ్బందులకు గురవుతునా ్నరని, రాత్రివేళల్లో సెంట్రల్ లైటింగ్‌ను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి లైట్లు పూర్తిస్థాయిలో వెలిగే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, వార్డు కౌన్సిలర్ భాస ్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, సీని యర్ నాయకులు వంగాల దానయ్య, మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ హాఫీజ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు విశ్వేశ ్వర్, మల్లయ ్య, సాయి, నర్సింహ, రవి, బోళ్ల వంశీ, కొత్తపల్లి ఉపేందర్, వరికుప్పల నాగేందర్ తది

## శ్రమకు తగిన వేతనం చెల్లించాలి

*తిరుమలగిరి జనవరి 5 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం శ్రామిక మహిళల శ్రమకు తగిన గుర్తింపు ఇచ్చి కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని ఐఎఫ్‌టియుజిల్లా కమిటి సభ్యులు దేసోజు మధు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని తెలంగాణ ప్రగతిశీల కెజిబివి నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధమ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.



ఈనెల 11న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మహాసభలు నిర్వహించబడు తున్నాయని ఆ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సి ంగ్ కార్మికుల జీవనస్థితిగతులు దిగజారిపోతు న్నాయని, కనీస గుర్తింపు ఇవ ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉద్యోగులకు పిఎఫ్, ఇఎస్‌ఐ హెల్త్ కార్డులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రా ష్ట్ర ప్రభుత్వం నాన్ టీచింగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సునిత, నీలమ్మ, సరిత, యాదమ్మ, సత్తయ ్య, రజిత, స్వరూప,రేణుక, నర్స మ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు పెండింగ్ డిఏ వెంటనే చెల్లించాలి

*తిరుమలగిరి జనవరి 5 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత ్వం ఉద్యోగుల పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల డిఏను వెంటనే చెల్లించాలని కేంద్ర ప్రభు త్వంతో సమానంగా ఎప్పటికప్పుడు డిఆర్ ప్రకటించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అ ధ్యక్షుడు జి.సుదర్శన్‌రావు, కార్యదర్శి బి.నర్సయ్య డిమాండ్ చేశారు. గురువారం మున్సిపాల్టీకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పెన ్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని, అన్ని జిల్లా కేంద్రాలలో వెల్‌నెస్ సెంటర్లు ఏరా ్పటు చేయాలని, అన్ని కార్పోరేట్ ఆస ్పత్రులలో హెల్త్‌కార్డులు అమలయ్యే విధంగా చూడాలన్నారు.ఈ కార ్యక్రమ ంలో జిల్లా సహాయ కార్యదర్శి పద్మారెడ్డి,



జిల్లా కౌన్సిల్ మెంబర్ వెంకటరెడ్డి, కృష్ణమాచారి, సిహెచ్.మల్లయ్య, సత్తిరెడ్డి, దామోదరాచారి, అమృతారెడ్డి, రాంరెడ్డి, ఉపేందర్‌రావు, దేవకుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*తిరుమలగిరి సాగర్, జనవరి 05, ప్రభాతవార్త:*

దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహ్మయ్య 67వ జన్మదినం సందర్భంగా ఎన్‌ఎల్ పౌండేషన్ అధ్వర్యంలో ఈ నెల 8న హాలియాలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నిర్వహించే మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర నాయకులు బాబురావునాయక్ అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఈ మెగా వైద్య శిబిరానికి అనుభవజ్ఞులైన వైద్య నిపుణులచే ఉచితంగా వైద్యం చేయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుండాల రవి, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్‌యాదవ్, చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు బూడిద హరికృష్ణ, మండల యువజన అధ్యక్షులు జటావత్ రమేష్‌నాయక్, మండల రైతు సంఘం అధ్యక్షులు పగడాల పెద్దరాజు, మండల ఉపాధ్యక్షులు చవ్వా నాసర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అంజిరెడ్డి, కోటిరెడ్డి, సర్పంచ్‌లు జగ్గీ, మునినాయక్, బిచ్యానాయక్, భాను, రాథోడ్, నాయకులు గుండాల కృష్ణ, అమృత్‌నాయక్, రూప్లానాయక్, సర్ధార్ సీతరాం, దేవ్, హనుమంత్, వల్లవాయ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## సావిత్రిబాయ్ పూలే అవార్డు గ్రహితకు సన్మానం



*తిరుమలగిరి సాగర్, జనవరి 05, ప్రభాతవార్త:*

సావిత్రిబాయ్ పూలే అవార్డుకు ఎంపికైన మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమురుగోటి జ్యోతిని గురువారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అనంతరం అమె మాట్లాడుతూ ఈ నెల 3న హైదరాబాద్ రవీంద్ర భారతిలో సావిత్రిబాయ్‌పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర బీసీ మహిళా సంఘం అధ్వర్యంలో వివిధ రంగాల్లో కృషి చేసిన మహిళలకు సావిత్రిబాయ్‌పూలే అవార్డుతో సత్కరించారు. తన ఎంపికకు సహకరించిన వారికి అమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, ఉపాధ్యాయులు పావని, బాలకృష్ణ, వీరయ్య, లావణ్య, జ్యోతి తదితరులు ఉన్నారు.

## వైభవంగా విష్ణుసహస్రనామ పారాయణములు



*మేళ్ళచెరువు జనవరి 5 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్స వ కార్య క్రమాలలో భాగంగా శ్రీవిష్ణుసహస్రనామపారాయణమలు, శ్రీవెంకటేశ్వ రునికి, శ్రీకృష్ణపరమాత్మకు, మహాలక్ష్మిదేవి అమ్మవారికి, గోదాదేవి అమ్మవారికి అష్టోత్తర శతనామార్చనలు, సప్తహారతులు, భజనలు, గుడిసే వలు, విశేషఅర్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహాచా ర్యులు, నల్లూరి తరుణాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, భక్తులు పాలొ ్గన్నారు.

## జాంభవసేన నూతన అద్యక్షునిగా రవీందర్

*రామన్నపేట, జనవరి5 ప్రభాతవార్త*

మండలంలోని వెల్లంకిలో గురువారం జాంభవసేన గ్రామశాఖ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అద్యక్షునిగా నకిరెకంటి రవీందర్, కార్యదర్శిగా నకిరెకంటి గణేష్ ను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన నూతన కమిటి సభ్యులను సంఘం ఆద్వర్యంలో ఘనంగా సాన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ జాంభవసేన అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి లింగస్వామి, కాట్రేగు సంజీవ,

# మిషన్ భగీరథ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**పెన్‌పహాడ్, ప్రభాతవార్త:**

మండలంలోని గ్రామాల్లో నెలకొన్న మిషన్ భగీరథ నీటి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తన అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథి పాల్గొని మాట్లాడారు గత మూడు సంవత్సరాల నుండి మండల అభివృద్ధి కోసం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు.



గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, తాశీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జ్ ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఎంఈఓ నకిరేకంటి రవి, ఏవో కృష్ణ సందీప్, ఏపీవో రవి, పిఎచ్‌సీ డాక్టర్ స్రవంతి, ఆర్టికల్చ్‌ర్ ఏఈ జగన్, పీఆర్ ఏఈ గోపినాయక్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, ఏఈలు సృజన, లింగయ్య, శ్రీనివాస్, జనార్దన్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉపేంద్ర, వీరమ్మ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి

**మోతె, జనవరి 05, ప్రభాతవార్త:**



మిరప సాగుకు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని హెచ్ఎం క్లాజ్ ఇండియా కంపెనీ వారి అగ్నివాస్ ప్రతినిధులు అలీ షేక్ సైదా ప్రసేన్జిత్ ముజుందార్ తెలిపారు. గురువారం హుస్సేన్ బాద్ గ్రామంలో నసర్ల పుల్లయ్య వ్యవసాయ క్షేత్రంలో అగ్నివాన్ మిరపరకం పంటను పరిశీలించారు. అగ్నివాన్ మిరప రకం అనుకున్న దానికన్నా ఎక్కువ గిగుబడి వచ్చిందని రైతులు తెలిపారు. మొక్క ఎదుగుదల, కాపు బాగుందని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. దిగుబడికి అనువైన రకం విత్తనాలని, కాయ చివరి వరకు సైజు తగ్గకుండా ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవడం వల్ల అనుకున్న దానికన్నా దిగుబడి ఎక్కువ వస్తుందని, రైతులు ఎప్పటికప్పుడు మెలకువలు తెలుసుకోవాలని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ఖమ్మం శ్రీ హనుమాన్ సీడ్స్ యజమాని శేఖర్, వెంకట్‌రెడ్డి, లింగయ్య, అమృతారెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

## దుకాణాలకు మళ్లీ వేలంపాట నిర్వహించాలి

**సూర్యాపేట, ప్రభాతవార్త:**



దురాజ్‌పల్లి జాతర పెద్దగట్టు వద్ద దుకాణాలకు మళ్లీ వేలం పాట నిర్వహించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇంచార్జి దర్మార్జున్ డిమాండ్ చేశారు. గురవారం జనసమితి పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ధర్మార్జున్ మాట్లాడుతూ దురాజ్‌పల్లి ఆలయ పరిదిలో జరిగే వ్యాపారాలకు నిర్వహిం చిన వేలం పాట లో జరిగిన అవతవకలు, అధికారపార్టీ నాయకుల దౌర్జన్యాలతో వ్యాపారస్తులు స్వేచ్ఛగా వేలంపాటలో పాల్గొన లేకపోయారని, తద్వారా దేవదాయశాఖకు రావాల్సిన ఆదాయంలో పెద్దఎత్తున గండి పండిందని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు ఒక మాఫియాలా వ్యవహరించి తక్కువ ధరకు వేలం దక్కించుకుని రెట్టింపు ధరకు స్థానికేతరులకు అమ్ముకున్నారని విమర్శించారు. ఇప్పటివరకు జరిగిన అన్ని మేళాలను రద్దుచేసి తిరిగి వేలం పాట నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమాశంకర్, జిల్లా అధ్యక్షులు మాంద్ర మల్లయ్య, ఉపాధ్యక్షులు కంబాల పల్లి శ్రీనివాస్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు వినయ్‌గౌడ్, యాకూబ్‌రెడ్డి, నెమ్మాది చినబిక్షం పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతర గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి

**సూర్యాపేట, జనవరి 05, ప్రభాతవార్త:**

ఫిబ్రవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరకు అన్ని సౌకర్యాలు మౌలిక కల్పనకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో పెద్దగట్టు పాలకవర్గంతో కలిసి జాతర గోడపత్రికను ఆవిష్కరించారు. రాష్ట్రంలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన లింగమంతుల స్వామి జాతరకు ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు కేటాయించినట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఈ సంవత్సరం 10 కోట్ల మేర అభివృద్ధి నిధులను కేటాయించామని త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కోటి సైదులుయాదవ్, డైరెక్టర్లు కాస శ్రీను, జటంగి వెంకటేశ్వర్లు, మట్టపల్లి శ్రీనివాస్‌యాదవ్, చింతకాయల జానయ్యయాదవ్, మొండికత్తి దుర్గమ్మ, మెంతెబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**ఆలేరుటౌన్, జనవరి 05, ప్రభాతవార్త:**

పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో చైర్మన్ కార్యాలయం ఆవరణంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు జన్మదిన వేడుకలు గురువారం కేక్ కట్ చేసి శాలువా సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, కౌన్సిలర్ కందుల శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, జెల్లీ నర్సింహులు, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, పత్తి వెంకటేశ్, ఎస్‌కె మహమ్మద్, ఆలేటి అనిల్, ఎండీ ఫయాజ్, ముద్దికొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పురపాలక సంఘం అభివృద్ధి లక్ష్యం



**ఆలేరుటౌన్, జనవరి 05, ప్రభాతవార్త:**

ఆలేరు పురపాలక సంఘం అభివృద్ధి లక్ష్యమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం స్థానిక 11,12వ వార్డులలో పోచమ్మ గుడి నుండి రామ్ శివాజీ నగర్‌లో, కురుమ సంఘం వరకు 10 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ జుకంటి శ్రీకాంత్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు జెల్లీ నరసింహులు, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్ కుమార్, జూకంటి ఉప్పలయ్య, జూకంటి శంకర్, చిమ్మి శివమల్లు, కొన్ని మల్లేష్, మన్నె సంతోష్, ఎండీ ఫయాజ్, చిమ్మి బాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనము ఢీ . మహిళ మృతి

**మోతె, జనవరి 05, ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనము ఢీ కొనడంతో తీవ్ర గాయాలు అయ్యి చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సిరికొండ గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ గ్రామానికి చెందిన ఉప్పుల ఎల్లమ్మ తమ గ్రామ శివారులో మంగళవారం రోజున వ్యవసాయ కూలీ పని చేసుకొని ఇంటికి వస్తుండగా ఎదురుగా కాశీగూడెం వైపు వెళ్తున్న షేక్ నన్నేసాబ్ అజాగ్రత్తగా నడుపుతూ ఎల్లమ్మను ఢీ కొట్టాడ. దీంతో ఆమెకు తీవ్రగాయాలు అయి మెరుగైన చికిత్స నిమిత్తము హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె చికిత్స పొందుతూ చనిపోయిందని తెలిపారు. మృతుడి కుమారుడు ఉప్పుల వెంకన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి



**మద్దిరాల, జనవరి 05, ప్రభాతవార్త:**

మండల రెడ్డిగూడెం వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో మహిళ అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన బొబ్బిలి స్రవంతి 28 రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒక రైతు వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. అందులో బాగంగా గురువారం కూలీలతో నాటు వేసే క్రమంలో స్రవంతి నాటు వేసే కూలీల దగ్గరికి వెళ్లే క్రమంలో అప్పటికే తెగివున్న విద్యుత్ వైర్ తగలడంతో షాక్‌తో అక్కడిక్కడే పొలంలో మృతి చెందిందని తెలిపారు. మృతురాలికి ఒక బాబు చరణ్ 6 ఇద్దరు కూతుర్లు ఉమా 9 వృతినతక 3 మృతురాలి భర్త బొబ్బిలి మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో బీజేపీదే అధికారం



**తుంగతుర్తి, జనవరి 05, ప్రభాతవార్త:**

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ పాలక్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సంకినేని నివాసంలో తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 7న జరిగే బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా వర్చువల్ మీటింగ్ విజయవంతం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా బూత్ స్థాయి నుంచి శ్రమించాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల అధ్యక్షులు గాజుల మహేందర్, భూతం సాగర్, సంజీవరెడ్డి, ఎంపీటీసీ పద్మ, లింగయ్య, బీజేపీ నాయకులు వడ్ల కొండ శ్రీనివాస్, పులిపంపుల సైదులుగౌడ్, నాగరాజు, యాదగిరి, కత్తుల నరేష్, నవీన్, చంటి అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



**అర్వపల్లి, జనవరి 05, ప్రభాతవార్త:**

317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీపీపీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల సైదులు, జిల్లా నాయకురాలు తీగల పూలన్‌లు కోరారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ పెడరేషన్ 2023వ సంవత్సరం క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు దబ్బేటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీనివాసులు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సైరెడ్డి మల్లారెడ్డి, అనుములపురి శ్రీదర్, గురుప్రసాద్, గోపాల్, ముత్యం ఉమ, కుంబం రేణుక, మోరా ఆనంద, సాటిక సుధాకర్, వై. మధుసూదన్‌రావు, గోపాల్ ముత్యం ఉమ, కుంభం రేణుక, మోరా ఆనంద, సాటిక సుధాకర్, వై. మధుసుదన్ రావు, రాజుల బిక్షం, చిప్పలపల్లి రవి, లింగాల రవి, పూసపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు అదృశ్యం

## -పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

చింతలపాలెం జనవరి 5 ప్రభాతవార్త



బాలుడు అదృశ్యమైన సంఘటన దొండపాడు గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధిలోని దొండపాడు గ్రామానికి చెందిన తిరుమలగిరి యశోద భర్త లక్ష్మయ్యల కుమారుడు తిరుమలగిరి భాను 10వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు సరిగా వెళ్లడం లేదని తల్లి మందలించడంతో మంగళవారం ఈనెల 3న రాత్రి ఇంటి నుండి వెళ్లిపోయాడని తల్లి యశోద పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు ఇచ్చారన్నారు. బాలుడు సుమారు 4.5 అడుగుల ఎత్తు ఉండి, చామనఛాయరంగు కలిగి, బ్లాక్ కలర్ ప్యాంట్, బ్లూ కలర్ చొక్కా వేసుకున్నాడని ఫిర్యాదులో తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.బాలుడి ఆచూకి తెలిసినవారు చింతలపాలెం పోలీస్‌స్టేషన్ నెం.8332901271కు సమాచారం అందివ్వాలన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



మఠంపల్లి జనవరి 5 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలోప్రత్యేకపూ జలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ అధికారికి మూడు సంవత్సరాల జైలుశిక్ష, ఖరారు చేసిన కోర్టు

దామరచర్ల జనవరి 5 ప్రభాతవార్త

విజిలెన్స్ అధికారినంటూ ఎరువుల షాప్ తనిఖీలకు వచ్చి ఆపై యజమానిని బంధించి నగదు, నగలతో ఉడాయించిన నకిలీ అధికారి అయితం రవిశంకర్‌కు మూడు సంవత్స రాల జైలుశిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ గురువారం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.మాధవి తీర్పునిచ్చారు. 2019లో మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో రైతుమిత్ర ఎరువుల షాప్‌లో యజమాని కృష్ణారెడ్డి ఒంటరిగా ఉండటాన్ని గమనించిన నిందితుడు తాను వి జిలెన్స్ అధికారినంటూ షాప్ తనిఖీ చేయాలంటూ బిల్డప్ ఇచ్చి అదుపు చూసి కృష్ణారెడ్డినిరూ ంలో బంధించి కౌంటర్‌లోని నగదు, బంగారం, వెండి ఉంగరాలతో ఉడాయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అప్పటిఎస్ఐ నర్సి ంహారావు నిందితుడిని చాకచక ్యంగా పట్టుకొని కోర్టుకు హాజరు పరిచారు. పిపి దీపారాణి, కోర్ట్ కానిసే ్ట బుల్ జానకిరాములు సరైన ఆధారాలు నిరూపించడంతో నిందితునికి శిక్ష ఖరారైనట్లు జానకిరాములు తెలిపారు.

# అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం కొమిరెల్లి శంకర్‌రెడ్డి-జయమ్మల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్న దానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, పెద్దగోని రమేష్ ఆలయ అర్చకులు ఓకాంశశాస్త్రి తదితరులున్నారు.

# గ్రామపంచాయితీలకు రావలసిన నిధులు వెంటనే విడుదల చేయాలని సర్పంచ్‌ల ధర్నా

మట్టంపల్లి జనవరి 5 ప్రభాతవార్త



గ్రామపంచాయితీలకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని మండలంలోని పలు గ్రామపంచాయితీలకు చెందిన సర్పంచ్‌లు గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10నెలలుగా గ్రామపంచాయితీలకు రావలసిన కేంద్ర, రాష్ట్ర నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష ్యం వహిస్తుందని,నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామ పంచాయితీలలో అభివృద్ధి పనులు ఆగిపోయాయని, చేసిన పనులకు బిల్లులు రాక అనేక ఇబ ్బందులు పడుతున్నామని, 15వ ఆర్థికసంఘం నిధులు సర్పంచ్‌ల ప్రమేయం లేకుండా ఆ నిధులను పక్కదారికి మళ్లించడం గ్రామ పంచాయితీల అభివృద్ధిని అడ్డుకోవడమేనని, వెంటనే పెండింగ్ బిల్లులను, 15వ ఆర్థికసంఘం నిధులు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోవిందు, కోల్లపూడి వెంకయ్య, బి.విజయ, ఎం.సుజాత, ఎస్.మీనా, బి.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ బిఆర్ఎస్ జెండా

## ..... ఎమ్మెల్యే రవీంద్రకుమార్

## .... బిఆర్ఎస్‌లో చేరికలు

దేవరకొండ,5జనవరి,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏ పల్లి మండలం అజ్మాపుంర గ్రామ సర్పంచ్ నగేష్, పిఏసిఎస్ డైరెక్టర్ రామకృష్ణ చారి, వార్డు సభ్యులు రామాదేవి శ్రీనివాస్‌తో పాటు అదే గ్రామానికి చెందిన 40మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం దేశంలోనే ఎక్కడా లేని పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. పేదలకు ఏ కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటామని ,భరోసపా ఇచ్చారు. మంచి పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వంగాల ప్రతాప్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్



వేలుగూరి వల్లపురెడ్డి, అర్వపల్లి నర్సి ంహ, గుండాల శ్రీనివాస్, ఎర్ర యాదగిరి ,గోవర్థన్, శ్రీనివాస్, నరేందర్, అర్ణయ్య, నిరంజన్, గోవింద్, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యవర్గ సభ్యునిగా కర్నాటి సురేష్ కుమార్

దేవరకొండ,5జనవరి,ప్రభాతవార్త:



భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దేవరకొండ పట్టణానికి చెందిన న్యాయవాది కర్నాటి సురేష్ కుమార్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి నియామక పత్రాన్ని సురేష్‌కు అందజేసి బిజెపి బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌తో పాటు జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జిల్లా ఇన్చార్జ్ ప్రదీప్ , సింగాలపల్లి గోపి, నల్లగొండ జిల్లా నాయకులకు ఈ సందర్భంగా సురేష్ ధన్యవాదాలు తెలిపారు.

# పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

చింతపల్లి,5జనవరి,ప్రభాతవార్త:



పిఆర్‌టియుఎస్ 2023 క్యాలెండర్‌ను గురువారం చింతపల్లి మండల ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, ఎంఈవో గురువారావు, మండల ఎఫ్ఎల్ఓ నోడల్ ఆఫీసర్ శరత్ యామినిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు సంతీప్‌కుమార్, కార్యదర్శి శ్యామల కిరణ్‌కుమార్, కొండూరు అంజనేయులు,శేషు, మల్లిఖార్జున్ , సుదీర్‌రాజు, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, హకీం, ప్రవీణ్, అరుణ్ కుమాఅన, హః౮/ శశ్రీఃఖణ్ణ, తదితతరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా టైబెల్టులు అందజేత

## .....మంచికంటి ధనుంజయ

చింతపల్లి,5జనవరి,ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గడియ గౌరారంలో చింతపల్లి షిరిడి సాయిబాబా మందిరం చైర్మన్ మంచికంటి ధనుంజయ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం ఉచితంగా టైబెల్టులు,గుర్తింపు కార్డులు అందజేశారు. పాఠశాలకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ,మండల రైతు సమన్వయసమతి అధ్యక్షులు శ్రీలక్ష్మి విద్యాసాగర్ రావు, మండల ఎఫ్ఎల్ఎన్ అధికారి శరత్‌యామిని, యుపిఎస్ నెల్వాలపల్లి ప్రధానోపాద్యాయులు వేణు,పాఠశాల చైర్మన్‌లు తంగెళ్ల శ్రీనివాస్,రహీం, పాఠశాల ఉపాద్యాయులు పి. భాగ్యలక్ష్మి, ఎల్.అచ్చాలి, కె.సైదులు, కె.కృష్ణ, సుమలత, శ్రీనివాసులు, ఎండి.షరీఫ్, సిఆర్‌పి శ్రీనివాస్‌రెడ్డి, ఎండి.రవూఫ్, ఎసిసి క్యాడెట్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చింతపల్లి,5జనవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొప్పరి అశ్విని గుండె జబ్బుతో బాదపడుతూ చికిత్సకు డబ్బులులేక ఇబ్బందులు పడుతుండటంతో చింతపల్లి కి చెందిన నాయకులు అయితమోని ధనరాజ్, మహ్మద్ రంజాన్‌లద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పూల యాదయ్య ముదిరాజ్ అశ్వినికి గురువారం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కాగా అశ్విని తండ్రి కొప్పరి వెంకటయ్య గతంలో అనారోగ్యంతో మృతి చెందగా , తల్లి రాజమణి పక్షవాతంతో మంచానపడింది. అశ్విని గుండెజబ్బుతో బాదపడుతుండగా ఆ కుటుంబం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తోంది.

# రైతును రాజును చేయాలన్నదే కెసిఆర్ లక్ష్యం

కోదాడ రూరల్, జనవరి 05 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కోర్ కార్బన్ ఎక్సోల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నేతృత్వంలో స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నీటి యాజమాన్య పద్ధతులపై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి కవితారెడ్డి మాట్లాడుతూ రైతును రాజును చేయడమే సిఎం కెసిఆర్ ధ్యేయమని, రైతు క్షేమానికి, దేశానికి శ్రీరామరక్ష అన్నారు. రైతు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. నేడు రాష్ట్రంలో రైతాంగం సంతోషంతో ఉన్నారన్నారు. రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వ్యవసాయంలో నూతన పద్ధతులను పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆధాయాన్ని పొ ందే మార్గాల వైపు దృష్టిసారించాలన్నారు. రైతులకు నూతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ తడి, పొడి సాగునీటి



యాజమాన్య పద్ధతుల్లో తక్కువ పెట్టుబడితో తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ దిగుబడి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు మంగమ్మ, గ్రామశాఖ అధ్యక్షుడు మహ్మద్ సలీం, శ్రీనివాసరెడ్డి, నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుల రిమాండ్

అనంతగిరి, జనవరి 05 (ప్రభాతవార్త)

ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఇరువురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ మొగిలయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తమ్ము శేషాద్రి పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో వీల్ అలైన్‌మెంట్ షాపు పెట్టుకుని కుటుంబంతో కలిసి తమ్మరబండపాలెంలో గత ఎనిమిది సంవత్సరాలుగా నివసిస్తున్నాడు. గత డిసెంబర్ నెలలో శేషాద్రి బంధువులు మృతి చెందడంతో ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లారు. ఇది గమనించిన గ్రామానికి చెందిన తిరుపతిరావు, సుల్తాని రాజులు డిసెంబర్ 19న అర్ధరాత్రి ఇంటి



ప్రహారీ గోడ దూకి వంట గది తలుపులు పగులకొట్టి ఇంట్లోకి ప్రవేశించి కప్‌బోర్డులో ఉన్న బంగారు ఆభరణాలు, వెండి సామాగ్రిని, టివి, కుట్టుమిషన్‌ను దొంగిలించారు. జనవరి 1న ఇంటికి చేరుకున్న శేషాద్రి కుటుంబ సభ్యులు చోరీ జరిగిన విషయాన్ని గమనించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ని ందితులు చోరీ చేసిన వస్తువులను ఖమ్మంలో అమ్మేందుకు ఆటో కిరాయికి తీసుకుని వెళ్తుండగా శాంతినగర్ గ్రామ శివారు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తిరుపతిరావు, రాజులు సామాన్లతో ఆటో దిగి నడుచుకుంటూ వెళ్తుండగా వారి మీద అనుమానం వచ్చి అదుపు లోకి తీసుకుని విచారించగా నిందితులను దొంగతనం చేసిన విషయాన్ని అంగీ కరించారన్నారు. నిందితుల వద్ద నుండి వస్తువులను స్వాధీనం చేసుకుని నింది తులను రిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## దాతృత్వం చాటిన మండల పార్టీ అధ్యక్షుడు

అనంతగిరి, జనవరి 05 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన శీలం అనిల్ ఇటీవల అకాల మరణం పొందడంతో ఆయన కుటుంబాన్ని స్థానిక ఎంపిటిసి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిల్ మంచి కబడ్డీ క్రీడాకారుడని, అనేక పోటీలలో తన ప్రతిభ కనబర్చి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చాడన్నారు. చెట్టంత కొడుకు కళ్ల ముందే చనిపోవడంతో కళ్ల ముందే మృతి చెందడంతో శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబం ఆర్థికంగా కూడా ఇబ్బంది పడుతూ ఉండడంతో ఆర్థిక సాయం అందించానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం రమ్య సత్యనారాయణ, ఐతబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ సభ్యుల మహా సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కోదాడ టౌన్, జనవరి 05 (ప్రభాతవార్త)



ఈ నెల 7న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించే పోలింగ్ బూత్ సభ్యుల మహా సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన యోజన కొరకు పార్టీ మండల అధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ అధ్యక్షతన గురువారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో ప్రతి గడపకు వెళ్లి ప్రచారం చేయాలని, ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను ధీటుగా ఎదుర్కోవాలని, 7వ తేదీన జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గోపాలకృష్ణ, సత్తుపల్లి ఇంచార్జి కనగాల వెంకట్రామయ్య, మండల అధ్యక్షుడు యేలేటి వెంకటేశ్వరరెడ్డి,

## ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ క్రీడలకు ఎంపిక

నడిగూడెం, జనవరి 05 (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన కేశబోయిన మురళీకృష్ణ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ క్రీడలకు ఎంపికయ్యారు. పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో ఆయన జర్నలిజం కోర్సు చదువుతున్నారు. ఆలిండియా యూనివర్సిటీ తరపున తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చెన్నై ఆధ్వర్యంలో 2022-23 సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ కాంపిటీషన్స్ జనవరి 9 నుండి 12 వరకు జరగనున్నాయి. ఈ క్రీడలకు తెలుగు యూనివర్సిటీ పక్షాన మురళీకృష్ణ షాట్‌పుట్ పోటీలకు ఎంపికయ్యారు. ఆయన ఎంపిక పట్ల యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ టి. కిషన్‌రావు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నడిగూడెంకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆయన ఎంపిక పట్ల హర్షం ప్రకటిస్తూ అభినందనలు తెలిపారు.

## బూత్ కమిటీల నియామకం

నడిగూడెం, జనవరి 05 (ప్రభాతవార్త)



మండలంలోని రామాపురం, చాకిరాల, ఎఖ్లాస్‌ఖాన్‌పేట గ్రామాలలో బిజెపి బూత్ కమిటీల నియామకం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు దున్నా సతీష్ ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నిక చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసి రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షుడు ఎస్‌కె లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, చక్రం, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి, బూత్ కమిటీ అధ్యక్షుడు గాంధీ, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఈవెంట్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు అభినందనలు

కోదాడ టౌన్, జనవరి 05 (ప్రభాతవార్త)



స్థానిక కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు ఫిజికల్ టెస్టుకు శిక్షణ పొందిన 260 మంది అభ్యర్థుల్లో 215 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కోచ్, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు నామా నర్సింహారావు పేర్కొన్నారు. గురువారం కళాశాల మైదానంలో శిక్షణ పొంది అర్హత సాధించిన అభ్యర్థులను ఆయన అభినందించారు. గత రెండు నెలల నుండి గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించామన్నారు. ఇంత భారీ సంఖ్యలో తమ వద్ద శిక్షణ పొందిన అభ్యర్థులు ఫిజికల్ టెస్టులో ఉత్తీర్ణత సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వారందరూ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నడిగూడెం, జనవరి 05 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన నడిగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4 లక్షల వ్యయంతో పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగాయన్నారు. వర్షం వస్తే బురదమయంగా మారి ప్రజల



రాకపోకలకు ఇబ్బందిగా మారు తున్న నేపథ్యంలో సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా యెల్లా శ్రీశైలం

మునగాల, జనవరి 05 (ప్రభాతవార్త)



మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా యెల్లా శ్రీశైలం నియామకమయ్యారు. ఇంతకు ముందు యాదాద్రి భువనగిరి జిల్లా మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసి రెగ్యులర్ డాక్టర్‌గా ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి దిలీప్‌కుమార్ ఉన్నత చదువుల నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లారు. నూతనంగా వచ్చిన వైద్యాధికారికి సిబ్బంది స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు వినోద, శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, స్వామి, శాంతయ్య, నర్సమ్మ, జగ్గయ్య, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

# దళిత టీచర్‌ను కులం పేరుతో దూషించిన వారిని శిక్షించాలి

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:**

నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ పాఠశాల దళిత ఉపాధ్యాఉడు మల్లీఖార్జున్‌ను కులం పేరుతో దూషించి అవమానపరిచిన మతోన్మాదులను శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. గురువారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అశ్వర్యదేవోభవ అని గౌరవించాల్సిన మన దేశంలో మతోన్మాదులు రౌడియింజం చేసి దళిత ఉపాధ్యాయుడిని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఈఘటనలో పాల్గొన్న మతోన్మాదులను కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. కార్యక్రమంలో



కందుకూరి కోటేష్, వింజమూరు శివ, రాము, పుల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మెగా అరోగ్య వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:**

నియోజకవర్గ ప్రజలు మెగా అరోగ్య వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ అన్నారు. గురువారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత నేత నోముల నర్సింహాయ్య 67వ జయంతి సందర్భంగా ఎన్ఎల్ పౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్ కరపత్రాలను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన హాలియాలోని కృష్ణవేణి టాలెంట్ సూక్లలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్‌లో వివిధ అరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు హెల్త్ చెకప్ చేయించుకొని అరోగ్యాన్ని కాపాడకోవాలని సదా అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు



కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, ప్రసాద్‌నాయక్, వెంకటయ్య, సురభి రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యుజె రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి
## జయశంకర్‌గౌడ్

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:**

ఈనెల 8వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే టీయూడబ్ల్యుజె 143 రాష్ట్ర మహాసభకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు జయశంకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం హాలియాలోని అర్అండ్‌బి అతిథి గృహంలో మహాసభ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానిక అల్లం నారాయణ నాయకత్వంలో టీయూడబ్ల్యుజె 143 యూనియన్ ముందంజలో ఉందన్నారు. రాష్ట్ర మహాసభకు నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మామిడి దుర్గాప్రసాద్, సుదీర్‌కుమార్, వెన్నెమాల రమేష్‌బాబు, మదనాచారి, నియోజకవర్గ నాయకులు మనాది రవీందర్, సముద్రాల దామోదర్, చవ్వా వెంకట్‌రెడ్డి, దొరేపల్లి వెంకన్న, లట్టుపల్లి కాశయ్య, నంది బిక్షం, పెదబోయిన అశోక్,



జువ్విరాజు, మెగావత్ శత్రునాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసిని ప్రైవేటుపరం చేసే ఆలోచన మానుకోవలి

**భువనగిరి టౌన్, జనవరి 05 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసిని కుదించే ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని మాజి ఎమ్మెల్సీ సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. గురువారం సుందరయ్య భవనంలో పార్టీ రా ష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి, మండల కార్యదర్శుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ నిన్నటి వరకు ఆర్టిసి అప్పులపాలు అయ్యిందని ప్రచారం చేసి ఇప్పుడు యాజమాన్యం తీసుకుంటున్న చర్యల వల్ల నష్టాలు తగ్గుతాయని అంటున్నారని, ఆర్టిసికి బడ్జెట్‌లో 1500 కోట్లు కేటాయించారు కానీ సంస్థకు ఇవ్వాల్సిన సొమ్ము ఎంత అనేది చెప్పడంలేదని అన్నారు. ఆర్టిసిని ప్రైవేట్‌పరం చేయడం కోసం 2019లోనే కసరత్తు ప్రారంభించినా దానిని నష్టాల పేరుతో ప్రచారం చేస్తూ ఇప్పుడు ప్రైవేట్‌పరం చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసిందని, దీనివల్ల ఆర్టిసిని మరింత దెబ్బతీసే ప్రయత్నం తప్ప మరొకటి కాదని అన్నారు. సంస్థలో 8357 ఆర్టీసి బస్సులు ఉండగా వాటి సంఖ్యను 5272 తగ్గించాలని సంస్థ చూస్తుందని, 2103గా ఉన్న అద్దె బస్సులను 49733 ఉన్న ఉద్యోగులను 24652 మందిని ఇంటికి పంపాలని కుట్ర చేస్తుందని అన్నారు. వెంటనే ఆర్టిసిని ప్రైవేటుపరం చేసే ఆలోచను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ




కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, జిల్లా కమిటి సభ్యులు సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, మద్దెల రాజయ్య, ఎండి.పాషా, జెల్లల పెంటయ్య, బూర్గు కృష్ణారెడ్డి, బబ్బూరి పోశెట్టి, బొడ్డుపల్లి వెంకటేశ్, గుంటోజు శ్రీనివాసచారి, గుండు వెంకటనర్సు, గంగాదేవి సైదులు, బండారు నర్సింహ, బొలగాని జయరాములు, రామేశ్వరి, రాములమ్మ, వెంకటేశ్, ఎంఎ ఇక్బాల్, ఉపెందర్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఓలంపియాడ్‌లో హాలియా పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:**



సైన్స్ ఓలంపియాడ్‌లో పౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ ఓలంపియాడ్ ఫస్ట్ లెవల్ పరీక్షలో హాలియా మున్సిపాలిటీలోని హాలియా పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎన్.లక్ష్మి 7వ తరగతి, ఎస్.స్ఫూర్తి 9వ తరగతి, ఎస్.చారిఅక్షిత్ 9వ తురగతిలు ఫస్ట్ లెవల్‌లో ప్రతిభను కనబరిచి సెంకడ్ లెవల్ పరీక్ష ఎంపికయ్యారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎమ్.మోహన్‌రావు, డైరెక్టర్లు టి.శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ ఎన్.గోపినాయర్, సైన్స్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఎన్.విష్ణు, అర్.మల్లీఖార్జున్, ఏ.అంజిబాబు, పి.కాశయ్యలు అభినందించారు.

# నెట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు అకాంక్ష విద్యార్థుల ఎంపిక



**హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:**

ఈనెల 6,7,8 తేదీల్లో ఖమ్మం జిల్లాలో నిర్వహించే 37వ సీనియర్ నెట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు హాలియాలోని అకాంక్ష పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశలకు చెందిన బి.సంపత్ 10వ తరగతి, బి.సాయి 10వ తరగతిలు పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యజమాన్యం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.కరీం, పీఈటీ అవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు గుండు రాజు, సతీష్, మురళి, నరేష్, మధుసూదన్ అభినందించారు.

# విద్యార్థులు బాగా చదవాలి
## జిల్లా విద్యాధికారి

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:**



పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులు మంచిగా చదవాలని, ఎక్కువ సమయం చదువుకు కేటాయించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. గురువారం హాలియాలోని కెజీబీవీ పాఠశాలను అయన సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులను వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానం రాబట్టారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి విద్యాశాఖకు మంచి పేరు తేవాలని సూచించారు. అదే విధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు, పాఠశాల ఎస్‌వో హైమావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం

**భువనగిరి టౌన్, జనవరి 05 ప్రభాతవార్త :**
రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ బెంగుళూరు వారి ఆద్వర్యంలో ఉపాధ్యాయులకు జరిగిన మొదటి బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాధికారి కె.నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందెలా ఉపాధ్యాయులు భోధించాలని, అందుకు ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకోవాలని అన్నారు. రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ మెంబర్ ప్రముఖ సైన్స్ సాహితి రచయిత్రి చాగంటి కృష్ణకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు నేర్పాలి అంటే ఉపాధ్యాయులు విద్యార్థులుగా మారి సైన్స్ అంశాలు భావనలు నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 200 మంది జిల్లా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ నుంచి జయ తీర్థారావు,



రిసోర్స్ పర్సన్లు పద్మప్రభు, పీర్వావలి, కరీమా, సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, జిల్లా సైన్ అధికారి భరణికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు స్వాగతంపలికిన బిఆర్ఎస్ నాయకులు



**భువనగిరి టౌన్, జనవరి05 ప్రభాతవార్త :**
విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి వస్తున్న ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని ఎయిర్‌పోర్టులో పూలబొకేలు అందజేసి స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. మండల,పట్టణ నాయకులు ఎమ్మెల్యేను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, ప్రజాప్రతినిధులు నీల ఓంప్రకాష్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, జిల్లా నాయకులు జెక్క రాఘవేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, సర్పంచ్ కంకల్ల మురళీకృష్ణ, కౌన్సిలర్ పంగారెక్క స్వామి, భగవాన్, రెడ్డినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వడాయిగూడెంలో షూటింగ్ సందడి



**భువనగిరి టౌన్, జనవరి 05 ప్రభాతవార్త :**
మండలంలోని వడాయిగూడెం గ్రామ బొడ్రాయి సెంటర్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ యూట్యూబ్ స్టార్ డాన్సర్ జాను లహరి పాల్గొన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని ప్రొడ్యూసర్ కట్టమనేని రవిశంకర్, మీడియా హెడ్ సుబ్రమణ్యం సారథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ సత్యసాగర్, హనుమంతు యాదవ్ స్వరకల్పనతో సంక్రాంతి పాటను గురువారం వడాయిగూడెం గ్రామంలో చిత్రీకరించారు. ఈ పాటలో జాను లహరి అబ్బుమైన నటన, నృత్యాలు చేసింది. పాట షూటింగ్‌తో గ్రామంలో ఒక్కసారిగా సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలా పోశెట్టి, మాజి సర్పంచ్లు కోట పెద్దస్వామి, రసాల అమృత, నరసింహ యాదవ్, మర్యాల మాజి సర్పమచ్ చీర సత్యనారాయణ, గ్రామ సెక్రెటరీ ఆమని, టియుడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, నాయకులు బొమ్మ నరేందర్, బబ్బురి పోశెట్టి, కామేడ్ కళ్లెం కృష్ణ గౌడ్, జక్కుల చంద్రయ్య, శెట్టి గోపాల్ యాదవ్, గుడిసెల అమరేందర్, వట్టపల్లి రమేష్, వెంకటేష్, శ్రీశైలం, ఉపేందర్, రవి, యాదగిరి, సురేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపాలిటీకీ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు

**భువనగిరి టౌన్, జనవరి 05 ప్రభాతవార్త :**



స్వచ్ఛ సర్వేక్షన్-2022 కార్యక్రమాల్లో భాగంగా భువనగిరి మున్సిపాలిటి బహిరంగ మల విసర్జన నిర్మూలన ఓడిఎఫ్ కింద లక్ష్యం సాధించినందుకుగాను గురువారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతులమీదుగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, భువనగిరి మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ ఉన్నారు.

# మురికి కాల్వ దుర్వాసనతో ప్రజల అవస్తులు


**భువనగిరి టౌన్, జనవరి 05 ప్రభాతవార్త :**
భువనగిరి పట్టణం 8వ వార్డు రాంనగర్‌లో మురికి కాల్వలు సరిగ్గా లేక మురికి నీళ్లు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాస వెదజల్లుతున్నాయి. ఈ దుర్గంధానికి వార్డు ప్రజలు తీవ్ర అవస్తలు పడుతున్నారని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం రామ్‌నగర్‌లో మురికి నీరు నిలిచి దుర్వాస వస్తుండడంతో వార్డు యువకులు ఫోటోలు తీసి సోషల్‌మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయగా అట్టి పోస్టులను చూసిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్‌కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్‌లు వెంటనే రామ్‌నగర్‌లో మురికి కాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటి పాలకవర్గం నిర్లక్ష్యాన్ని అద్దంపట్టే విధంగా వార్డులోని వీధివీధిలో మురికికాల్వ నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని, ప్రాథమిక పాఠశాల చుట్టూ మురికి నీళ్లతో విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని అన్నారు. వెంటనే మున్సిపల్ చైర్మన్, కమీషనర్‌లు వార్డును పరిశీలించి మురికి కాల్వ సమస్య పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో



పార్టీలకు అతీతంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్, ఈరపాక నర్సింహ, నాయకులు సుధాకర్, నర్సింహ, శ్రీను, బాల నరసింహ, గణేష్, దాసరి మధు, రషీద్ మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి


**మోటకొండూర్, జనవరి 05 ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి చెందిన పీసరి మోహన్‌రెడ్డి రూ.60 వేలు, గిరబోయిన మల్లయ్యకు రూ.60 వేలు, పన్నాల సుధాకర్‌రెడ్డికి రూ.60 మరియు కళ్యాణలక్ష్మి 7 చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పైళ్ళ ఇందిరా సత్యనారాయణరెడ్డి, జెడ్పిటిసి పల్ల వెంకటరెడ్డి, సబ్ రిజిస్ట్రార్ తహశీల్దార్ జ్యోతి, ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య, మండల కోఆప్షన్ మెంబర్ ఎండి.బురాన్, సర్పంచ్ దెవు విజయ, మండల మహిళా అధ్యక్షురాలు బొలగాని నాగమణి, పన్నాల నవీన్‌రెడ్డి, గండమల్ల మధు, బొట్ల శ్రీనివాస్, బుగ్గ నాగరాజు, కొంతం అంజిరెడ్డి, బొట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీలను పాత నోటిఫికేషన్ ద్వారానే భర్తీ చేయాలి

**భువనగిరి టౌన్, జనవరి 05 ప్రభాతవార్త :**
వైద్య మరియు ఆరోగ్య శాఖలో పాత నోటిఫికేషన్ ద్వారానే ప్రస్తుతం ఉన్న 40 ఖాళీలను భర్తీ చేయాలని వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అతహార్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతహార్ విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 4వ తేది జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ వారు అవుట్‌సోర్సింగ్ పద్దతిలో మొత్తం 40 ఉద్యోగాలకు ఎంఎల్‌హెచ్‌పి అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతూ ప్రకటన విడుదల చేయడం జరిగిందని దానికి గాను దరఖాస్తు రుసుము రూపంలో ఓసి మరియు జనరల్ అభ్యర్థుల నుండి రూ.500, బిసి,ఎస్సి,ఎస్టి అభ్యర్థుల నుండి రూ.300 చెల్లించాలని కోరారని, కానీ గతంలో సెప్టెంబర్ 9,2022లో 27 పోస్టులకు గాను ఇలాటే పత్రికా ప్రకటన విడుదల చేస్తే దానికిగాను 354 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో 27 మందిని మెరిట్ ద్వారా ఎంపిక చేసారని అన్నారు. తిరిరి మూడు నెలల తర్వాత మళ్లి కొత్త నోటిఫికేషన్ ఎందుకు విడుదల చేశారని, గతంలో డబ్బులు చెల్లించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో మిగిలిన 327 మందిలో మెరిట్ పద్దతిలో ఎంపిక చేసి ప్రస్తుతం ఉన్న 40 పోస్టులు భర్తీ



చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 327 మంది అభ్యర్థులను వెంటబెట్టుకుని కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాయినివాస్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి సోహైల్, యూత్ కార్యదర్శి రాఖేష్, మాజీద్, వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభినందనీయం

*గుండాల, జనవరి 05 (ప్రభాతవార్త :*

మారుమూల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవడానికి ముందుకు రావాలని జెడ్పిసిఈఓ సిహెచ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని మాసాన్‌పల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో హరితహారం, పల్లెప్రకృతి వనాలను గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించి అనంతరం స్థానిక పాఠశాల విద్యాబోధన జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి పనులు పూర్తి అయ్యేందుకు సమిష్టిగా ముందుకెళ్లడం హర్షనీయమని కొనియాడారు. ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజల జీవన విధానం కొనసాగేలా అనేక సంక్షేమ అభివృద్ధి పనులు



కేటాయిస్తుందని, ప్రజాప్రతినిదులు అధికారులు సమన్వయంతో వ్యవహరించి ముందుకెళ్లండడం ప్రశంసనీయమని కొనియాడారు. ఆయనవెంట ఎండిఓ శ్రీనివాసరావు, ఎంపిఓ పైళ్ళ జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ ఏలూరి రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ల పంపిణి

*భువనగిరి, జనవరి 05 (ప్రభాతవార్త :*



2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని అనంతారం గ్రామంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సామల వెంకటేష్ తెలుగు క్యాలెండర్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బొట్టు మల్లేశం, మచ్చ కృష్ణ, చింతల నర్సిరెడ్డి, మధిర వినోద్, కొంగల వెంకటేశ్, నల్ల శ్రీను, పబ్బాల అశోక్, బొడ్డు మల్లేశ్, కళ్లెం పద్మారెడ్డి, కదురు ఆంజనేయులు, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడల మానసిక ఉల్లాసానికి దోహదం

*గుండాల, జనవరి 05 (ప్రభాతవార్త :*



గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడాపోటీలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని టెస్కాబ్ వైస్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన గుండాల మండలం వంగాల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు స్నేహభావంతో పాటు జాతీయ సమైక్యతకు దోహదపడతాయన్నారు. ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తుందని ఈ అవకాశాన్ని పార్టీల తారతామ్యంలేకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఎస్సై డి.యాకన్న, వైస్ ఎంపిపి మహేశ్వరం మహేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పాల అబ్బులు, మాజీ ఎంపిపి సంగి వేణుగోపాల్, ఆల్దా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దార సైదులు, ఎంపిటిసి పొన్నగాని మహేష్, మార్కెట్ డైరెక్టర్ వంగూరి మల్లయ్య, రైతు కోఆర్డినేటర్ పురుగుల మత్స్యగిరి, సర్పంచ్‌లు జక్కుల బిక్షమయ్య, చింతం వరలక్ష్మి, ఉపసర్పంచ్‌లు కొనగల్ల గణేష్, నర్సిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బండ రమేష్‌రెడ్డి, చింతం ప్రకాష్, క్రీడా నిర్వహకులు జటంగి నాగరాజు, చిప్పలపల్లి సాగర్, నర్సింహ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

*భువనగిరి టౌన్, జనవరి 05 (ప్రభాతవార్త :*



నూతన సంవత్సరం సందర్భంగా గురువారం భువనగిరి రూరల్ ఎస్సై రాఘవేందర్ గౌడ్‌ను బిఆర్ఎస్ మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పోలా ప్రవీణ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సైకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, చంటి తదితరులు పాల్గొన్నారు.

# నీటి వసతి కల్పించాలని వినతి

*గుండాల, జనవరి 05 (ప్రభాతవార్త :*

మండలంలోని తుర్కలాపురం గ్రామంలో ఎంతో విశిష్టత కలిగిన శ్రీ లింగమంతుల స్వామి ఆలయానికి మిషన్ భగీరథ నీటి సౌకర్యం కల్పించడంతో పాటు గుట్టపైకి వచ్చే రోడ్డును బీటి రోడ్డుగా మార్చాలని మార్కెట్ డైరెక్టర్ వంగూరి మల్లయ్య, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతీ రెండేళ్లకు ఒకసారి దూరాజ్‌పల్లి జాతర తరహాలో ఇక్కడ యాదవులు పండుత నిర్వహిస్తున్నారని నీటి వసతి, రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని జిల్లా చైర్మన్‌కు విన్నవించుకున్నారు. సానుకూలంగా స్పందించిన మహేందర్‌రెడ్డి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, యాదవ సంఘం నాయకులు ఉప్పుల లింగయ్య, పురుగుల మత్స్యగిరి,



పురుగుల లింగస్వామి, అశోక్, ఉప్పుల మత్స్యగిరి, వంగూరి అనీల్, పురుగుల సోమన్న, ఉపసర్పంచ్ కొనగల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### జెడ్పిసిఈఓ కృష్ణారెడ్డి

*గుండాల, జనవరి 05 (ప్రభాతవార్త :*



పారదర్శకంగా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జెడ్పిసీఈఓ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల పరిషత్ కార్యాలయాన్ని వార్షిక ఆదాయ వ్యయాల రికార్డుల నిర్వహణపై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆయన, వ్యయాలకు సంబంధించిన మండల పరిషత్ రికార్డుల నిర్వహణతీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేర్చేందుకు ప్రజలు, ప్రజాప్రతినిదులు సమన్వయంతో వ్యవహరించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఆయన వెంట ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు, ఎంపిఓ జనార్దన్‌రెడ్డి, జెడ్పిసూపరిండెంట్ తదితరులు ఉన్నారు.

## పాముకాటుకు పాడిగేదె మృతి



*గుండాల, జనవరి 05 (ప్రభాతవార్త :*

మండలంలోని పాచిల్ల గ్రామంలో పందుల నరేష్ అనే రైతుకు చెందిన పాడిగేదె గురువారం పాముకాటుతో చనిపోయింది. పాడిగేదెను నమ్ముకుని జీవనపోరాటం సాగిస్తున్న నరేష్ కుటుంబం పాముకాటుతో పాడిగేదె చనిపోవడంతో కన్నీళ్లపర్యంతం అయ్యారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, సర్పంచ్‌లు పందుల రేఖ, చింతం వరలక్ష్మిలు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యేను కలిసినమండల నాయకులు

*భువనగిరి టౌన్, జనవరి 05 (ప్రభాతవార్త :*

భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు నల్లమాస సత్యనారాయణ గౌడ్, పుట్ట వీరేష్ యాదవ్, మండల అధ్యక్షులు జనగాం పాండు, మండల ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, పరమేశ్వర్‌రెడ్డి, సిలివేరు మధు, శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మెస్, కాస్మొటిక్ ధరలు పెంచాలని..ప్లేట్లతో నిరసన

మిర్యాలగూడ రూరల్, జనవరి 5 ప్రభాతవార్త

సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని, మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎమ్ఎల్ఏ క్యాంపు కార్యాలయం ఎదుట అన్నం ప్లేట్లతో ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అవాజ్‌కమిటి జిల్లా అధ్యక్షులు అంజద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శంకర్‌లు మాట్లాడుతూ మెస్ చార్జీలు పెంచి ఏదేళ్లు గడుస్తున్నాయని, పెరిగి ధరలకు అనుగుణంగా మళ్లీ ధరలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి కళాశాల హాస్టళ్ల విద్యార్థులకు ప్యాకెట్ మనీ ఇస్తున్నట్లు ప్రకటనలు చేయడమే తప్ప ఒక్క రిరికి కూడా అందలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మొటిక్ ధరలు పెంచాలని, ప్రతి విద్యార్థికి సకాలంలో ప్యాకెట్ మనీ అందించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు చేసాతమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వదూద్, జగన్‌నాయక్, వీరన్న, సంపత్, సమ్మద్, ఉపేందర్, కోటేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# సాయిబృందావనంలో ప్రత్యేక పూజలు

భూదాన్‌పోచంపల్లి రూరల్, జనవరి 05 ప్రభాతవార్త :



మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలోగల సాయిబృందావనం దివ్యక్షేత్రంలో అష్టభుజి దేవాలయంలో జెడ్పిటిసి కోటపుష్పలత మల్లారెడ్డి మరియు వివిద గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు సాయిబాబుకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, ఎంపిటిసి రావుల శ్రీదేవి, బందారపు సుమలత, సర్పంచ్‌లు దుర్గం స్వప్న, పర్నె రజిత, పక్కీరు లావణ్య, పగిళ్ల స్వప్న, మంజుల, సిర్పంగి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# వననర్సరీ పనులను వేగవంతం చేయాలి

## -మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, జనవరి 5 ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో వననర్సరీ పనులను వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఎన్ఆర్ఈజిఎస్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపిడిఓ జ్యోతిలక్ష్మితో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం పుష్పగుచ్ఛం అందజేశారు. ఆమె మాట్లాడుతూ అందరి సమన్వయంతో మండలాభివృద్ధికి పాటుదాలని, జిల్లాలోనే మండలాన్ని ప్రథమస్థానంలో నిలిపేందుకు అందరూ సహకరించాలన్నారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా ఎవెన్యూ, బండ్‌ప్లాంటేషన్, ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాలు, ఇంటింటికి మొక్కలనందించేందుకు 46 గ్రామపంచాయతీల్లో ప్రతి గ్రామపంచాయతీకి పదివేల మొక్కల చొప్పున అందించేందుకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రసహాయకులు, ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో నాణ్యమైన మట్టితో సంచులను నింపేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఏపిఓ పయిడిమర్రి శిరీష, ఇసి కళావతి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ పోషయ్య, టైపిస్ట్ ఫెరోజ్, టిఎలు రేణుక, రాజేశ్వరి, అండాలు, పురుషోత్తం, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలిలు ఐక్యత చాటాలి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 5 ప్రభాతవార్త



రాజకీయ ఆర్థికంగా అభివృద్ధికి పద్మశాలిలు ఐక్యత చాటాలని జాతీయ చేనేత ఐక్యవేదిక వ్యవస్థాపకులు రాపోలు వీరమోహన్ అన్నారు. గురువారం పట్టణంలోని లక్ష్మీగార్డెన్స్‌లో నియోజకవర్గ పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రావిరాల శ్రీలత, పున్న రాములు, తిరందాసు వేణుగోపాల్, రాపోలు వెంకటేశ్వర్లు, బిక్షం, నారాయణ, బ్రహ్మం, పిల్లమర్రి రవి, వినోద్, శ్రీనివాస్, రావిరాల శ్రీనివాస్, ప్రసాద్, చిలుకూరి శ్రీనివాస్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పాఠశాలల్లో పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

పెద్దవూర, జనవరి 5 ప్రభాతవార్త:



మన ఊరు మన బడి పాఠశాలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిఈఓ బిక్షపతి అన్నారు. గురువారం డిఈఓ బిక్షపతి మండలంలోని ఎంపిపిఎస్ కొత్తగూడెం, ఎంపిపిఎస్ చిన్నగూడెం, జడ్పీహెచ్ఎస్ పెద్దగూడెం పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముఖ్యంగా మాఊరు మనబడి పథకం కింద ఎంపిక కాబడిన పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఈనెల 9వ తేదీ వరకు రెండు పాఠశాలలు ప్రారంభానికి సిద్ధం చేయాలని అందువలన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయకుండా దగ్గరుండి పాఠశాల అభివృద్ధి పనులను చేయించాలని ఆదేశించారు. అక్కడక్కడ మన ఊరు మనబడి పాఠశాలల్లో పనులు నత్తనడకన జరుగుతున్నట్లు తమ పరిశీలనలో వెల్లడైనది కావున ఇక ఏమాత్రం ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం చేయకుండా అందరూ కూడా తమతమ పాఠశాలల్లో పనులను యుద్ధప్రాతిపదికన చేయించాలని ఎప్పటికప్పుడు పై అధికారుల సూచనలను ఆదేశాలను పాటిస్తూ వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎల్ఎన్ బోధనా విధానం పకడ్బందీగా అమలు అయ్యేలా చూడాలని మండల విద్యాధికారి శ్రీబాలుకి, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి శ్రీశ్రీనివాస్ గారికి సూచించారు. తదుపరి జడ్పీహెచ్ఎస్ పెద్దగూడెం పాఠశాలను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉదయం సాయంత్రం వేళల్లో నిర్వహించాలని తగు ఆదేశాలు ఇచ్చారు. మండల విద్యాధికారి లావూరి బాలు మండల నోడల్ అధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, జ్యోతి పాల్గొన్నారు.

# ఎఎస్ఐ నారాయణ మృతి

మిర్యాలగూడ క్రైం, జనవరి 5 ప్రభాతవార



మిర్యాల గూడ పట్టణంలోని 6వవార్డు ఇందిరమ్మకాలనీ(వివేకానంద) కాలనీలో నివాసముంటున్న ఎఎస్ఐ నారాయణరావు(55) అనారోగ్యంతో హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. రాచకొండ కమీషనరేట్ పరిధి లోని చేస్తున్న నారాయణ రావు ఇటీవల నల్లగొండకు బదిలీపై వచ్చారు. రెండు నెలలుగా అనారోగ్యం బారినపడ్డ నారాయణావు గురువారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పోలీస్ అధికారులు, ఉద్యోగ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. మృతునికి ఇద్దరు కుమారులున్నారు.

# ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్

తుర్కపల్లి ప్రభాతవార్త:



ములకలపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరియాల ప్రభాకర్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతను టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నందున భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున వారి కుటుంబానికి రూ.2 లక్షలు ఇన్సూరెన్స్ కింద మంజూరు చెక్కును ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గురువారం బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిదెదన కరుణాకర్, సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, పోగుల ఆంజనేయులు, మాంసాని సత్యనారాయణ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమించాలి: కాసం



రాజాపేట, జనవరి 05, (ప్రభాతవార్త):
పార్టీ మరింత పటిష్టత కోసం ప్రజల సమస్యల పరిష్కారంకై నిరంతరం ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు శ్రమించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. రాజాపేటలోని గెస్ట్ హౌస్‌లో గురువారం ఆ పార్టీ సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. జనవరి 7వ తేదీన జాతీయ అధ్యక్షులు జె.పి నడ్డా, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో 119 నియోజకవర్గాల్లో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో భాగంగా రాజాపేట మండల అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్నహక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, ఆలేరు నియోజకవర్గ పాలక్ పరకాల మాజీ ఎమ్మెల్యే ములుగు బిక్షపతి, నూతన ప్రభారిగా నియమితులైన కళ్లెం రవీందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్‌గౌడ్, ఆలేరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పడాల శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చెరిగె శ్రీనివాస్, కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల మురళీధర్‌రెడ్డి, రాజాపేట పాలచైర్మన్ గాండ్ల నర్సింగరావు, మేకల రమేష్ మడలం ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, పెంట నాగరాజు, బిళ్లకుదురు బాలయ్య, పట్టణ అధ్యక్షులు ఎర్రగోకుల వినోద్, యువమోర్చా మండల అధ్యక్షులు బుర్గు శేఖర్‌రెడ్డి, గుర్రం విద్యాసాగర్, బెడిదే కృష్ణ, చింతం వేణు, జెన్న సిద్దులు, సాధనబోయిన శంకర్, గుగ్లోత్ రమేష్‌నాయక్, చింతల కృష్ణ, కోయ ఉపేందర్, ఉప్పరి మల్లేష్, దిడ్డి సత్యనారాయణ, కొన్నే విజయ్, రంగ నరేష్, బొంగోని నర్సింహులు, కటకం నగేష్, పెంట రామకృష్ణ, అమ్మరాజు శ్రీనివాస్, రాజం నగేష్, కోయ మధు, పారుపల్లి సంజీవరెడ్డి, చాప మల్లేషం, భూక్య గాంజా తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి, వీరారెడ్డిపల్లి(ఎన్‌జీ బండల్), తిరుమలాపూర్, వాసాలమర్రి, గోపాలపూర్, గంధమల్ల గ్రామాల్లో కళ్యాణ లక్ష్మి చెక్‌లను ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, కనకలక్ష్మి, రైతు బంధు అధ్యక్షులు నర్సింలు, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ, సాగర్ల శ్రీవాణి పరమేష్, మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, భాస్కర్‌నాయక్, పుట్ట సాయి అశోక్, బాలేష్, సురేష్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో బ్యాంకు ఎదుట నిరసన

తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇస్తూ రైతు ఖాతాను హోల్డ్‌లో పెట్టిస్తూ రైతుల డబ్బులు తిరిగి ప్రభుత్వమే తీసుకుంటుంది. రైతులకు పెట్టుబడి సాయం ఇస్తున్నమని ఎంతో గొప్పగా చెబుతున్న బిఆర్ఎస్ సర్కార్ రైతులను మోసం చేస్తుందని ఖాతాలో వేసిన రైతుబంధును రెన్యువల్ పేరుతో రైతులను మోసం చేస్తూ ఏకకాలంలో రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయని సర్కార్ తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని ఎటువంటి షరతులు లేకుండా బ్యాంకులో వచ్చిన రైతు పెట్టుబడి సాయాన్ని రైతులకు అందజేయాలని అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంవత్సరానికి రూ.6000 ఇస్తున్నటువంటి పెట్టుబడి సాయని నేరుగా బ్యాంకుర్లు రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది జరిగిన భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రమేష్ నాయక్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి పెండెం నరసింహులు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు గోనే స్వరూప, బీజేవైఎం ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ బానోత్ నరేందర్ నాయక్, బానోత్ శత్రు నాయక్, జక్కుల వెంకటేష్ యాదవ్, బీజేవైఎం జిల్లా నాయకులు నరసింహ నాయక్, మండల ఉపాధ్యక్షులు గొర్ల రామచంద్రం, గుండెబోయిన మల్లేష్, గోనె కృష్ణ, గట్టు శ్రీకాంత్, వివిధ మోర్చాల అధ్యక్షులు పాముల ప్రవీణ్, ధ్యానబోయిన వెంకటేష్, షేక్ చాంద్ పాషా, గోనె అంజయ్య, మేకల పాండు యాదవ్, కోట విజయ్, ఆకుల భాస్కర్, తరుణ్‌శ్రీహరి, వాంకుడో సాయి, మాలోత్ రాములునాయక్, అశోక్‌నాయక్, శ్రీకాంత్‌నాయక్, పూలపల్లి రాధాకృష్ణ, రేణిగుంట భాస్కర్, కూటి లచ్చయ్య, గుండెబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కూలీలకు ఇంటి రుణసదుపాయంగా 5లక్షలు ఇవ్వాలి

రామన్నపేట, జనవరి5 ప్రభాతవార్త
ఇండ్లు లేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఇంటి నిర్మాణ సాయం 5 లక్షల రూపాయలు అందివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెల్లెల పెంటయ్య అన్నారు. నీర్నెంల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం రోజువారి కూలీపై ఆధారపడి ప్రజలు జీవనం గడుపుతున్నారని ఇప్పటికీ కనీసం ఉండడానికి ఇళ్ళులేవని తెలిపారు. పెరిగిన ధరలతో కట్టుకునే స్తోమతలేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణాలకు మూడు లక్షల రూపాయలు అందిస్తామని ప్రకటించడం అభినందనీయమేనని, కానీ ఐదు లక్షలకు పెంచితే కొంత ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం.పి.పి నాగటి ఉపేందర్, నాయకులు బోయిని ఆనంద్, పిట్టల శ్రీనివాస్, ఏబూషి రవి, సాయిలు, బోయిని ఐలమ్మ, నాగటి లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితి భూమిని ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం

సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్

కొండమల్లేపల్లి,5జనవరి,(ప్రభాతవార్త):



గతంలో గ్రామ పంచాయితీకి ఇచ్చిన భూమిని తిరిగి ఆక్రమించడానికి ప్రయత్నిస్తే సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు సుమారు 20ఏళ్ల క్రితం చేసిన జెబి వెంచర్ గ్రామ పంచాయితీకి కేటాయించిన భూమిని కొందరు వ్యక్తులు కబ్జాచేయడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో సర్పంచ్ పాలకవర్గం సభ్యులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయితి స్థలాల చుట్టు త్వరలో కంచె ఏర్పాటు చేస్తామని తెలిపారు. సర్పంచ్ వెంట మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, అంకిరెడ్డి శేఖర్, ముచ్చర్ల యాదయ్య, రావుల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులను సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఆలేరు పాలక్ పరకాల మాజీ శాసనసభ్యులు ములుగురి బిక్షపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాశం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణలో ఈనెల 7వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా బూత్ కమిటీలపై స్థాయి నాయకులతో ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో వర్చువల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ వర్చువల్ ర్యాలీలో ఆల్ ఇండియా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డా పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబారికళ్లెం రవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మాదిరెడ్డి సుభాష్‌రెడ్డి, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చెరిగే శ్రీనివాస్, పార్లమెంట్ మాజీ కో కన్వీనర్ మురళీధర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, యట పెంటయ్య, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రమేష్ నాయక్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి పెండెం నరసింహులు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు గోనే స్వరూప, బీజేవైఎం ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ బానోత్ నరేందర్ నాయక్, బానోత్ శత్రునాయక్, జక్కుల వెంకటేష్ యాదవ్, గుగులోత్ భాస్కర్‌నాయక్, మాలోత్ శ్రీనునాయక్, నూనావత్ దేవేందర్ నాయక్, బీజేవైఎం జిల్లా నాయకులు నరసింహనాయక్, మండల ఉపాధ్యక్షులు గొర్ల రామచంద్రం, గుండెబోయిన మల్లేష్, గొనె కృష్ణ, బత్తుల అనిల్, గట్టు శ్రీకాంత్, వివిధ మోర్చాల అధ్యక్షులు పాముల ప్రవీణ్, ధ్యానబోయిన వెంకటేష్, షేక్ చాంద్‌పాషా, గోనె అంజయ్య, మేకల పాండుయాదవ్, కోట విజయ్, ఆకుల భాస్కర్; తరుణ్ శ్రీహరి, వాంకుడో సాయి, మాలోత్ రాములు నాయక్, అశోక్ నాయక్, శ్రీకాంత్ నాయక్, పూలపల్లి రాధాకృష్ణ, రేణిగుంట భాస్కర్, కూటి లచ్చయ్య, గుండెబోయిన మహేష్, మేకల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి భారీగా బిఆర్ఎస్‌లో చేరికలు

## ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో చేరిన మేకల

కట్టంగూర్, జనవరి 5 ప్రభాతవార్త

టిఆర్ఎస్ వ్యవస్థాపకులు కెసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్దఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రానికి చెందిన మేకల జనార్ధన్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా బిఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే చిరుమర్తి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సరైన గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా వివిధ పార్టీల నుంచి పెద్దఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బిఆర్ఎస్‌తోనేఅభివృద్ధిసా ధ్యమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఉపసర్పంచి అంతటి శ్రీను, మేకల రమేష్, పులిగిల్ల వెంకన్న, అంతటి శ్రీను పాల్గొనగా టిఆర్ఎస్‌లో చేరిన వారిలో మేకల జనార్ధన్‌తోపాటు మేకల శివ, మేడి ఆంజనేయులు, పీర్ల సాలయ్య, ఏర్పుల యాదయ్య, వీరమల్ల రామలింగయ్య, తోట లక్ష్మయ్య, గోపగాని శంకర్, ఆవుల సోమమ్మ, మనిపాటి రాధ, పర్వతాలు, సైదమ్మ పాల్గొన్నారు.



## ఆహార బద్రత కార్డుదారులకు ఉచిత బియ్యం

నల్లగొండ ప్రతినిధి,5జనవరి,ప్రభాతవార్త:

జనవరి మాసమునకుగాను నల్లగొండ జిల్లాలోని ఆహార బద్రత కార్డు దారులకు 3671 మెట్రిక్ టన్నుల బియ్యం ఉచితంగా పంపిణి చేయనున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందులో ఆంత్యోదయ ఆహారబద్రత కార్డు దారులకు 799 మెట్రిక్ టన్నులు, అన్నపూర్ణ ఆహార బద్రత కార్డుదారులకు 0.365 మెట్రిక్ టన్నులు మొత్తం 4470 మెటిక్ర్ టన్నులు బియ్యం కేటాయించినట్లు పేర్కొన్నారు. ఆహార బద్రత కార్డు కలిగిన ప్రతి లబ్దిదారునకు 5కిలోల చొప్పున అంత్యోదయ కార్డుదారునికి 35కిలోలు ,అన్నపూర్ణ కార్డుదారునికి 10కిలోల చొప్పున బియ్యం ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందని, ఈ నెల 7నుండి ప్రతి రేషన్ కార్డుదారులు ప్రభుత్వ చౌకదరల దుకాణాల్లో ఉచిత బియ్యం పొందాలని ,సాంకేతిక కారణాలవల్ల ప్రతి నెల ఇచ్చే 5వ తేదీకి బదులుగా 7వ తారీఖుకు బదిలీ కావడం జరిగిందని పేర్కొన్నారు.

## ఎస్సీ బాలికల సంక్షేమ హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలి

దేవరకొండ,5జనవరి,ప్రభాతవార్త:

పట్టణంలోని ఎస్సీ బాలికల సంక్షేమ హాస్టల్‌లో మౌలిక సదుపాయాలతో పాటు నీటి సమస్య పరిష్కరించాలని ఏబివిపి ఆధ్వర్యంలో గురువారం ఆర్‌డివో గోపిరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబివిపి నగర మహిళా ఇన్చార్జ్ అంకూరి శ్రావ్య మాట్లాడుతూ హాస్టల్‌లో నీటి సమస్య అధికంగా ఉందని, కనీస అవసరాలకు నీళ్లులేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేధన వ్యక్తం చేశారు. భోజనంలో నాణ్యత లోపించిందని ఉన్నతాధికారులు తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నగర కార్యదర్శివ యల్లమల్ల గోపి చంద్, గోపి, ప్రభు, రాకేష్, అఖిల్, ఈశ్వర్, గణేష్, కావ్య, శిరీష, ఊర్మిళ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని వినతి

మర్రిగూడ, జనవరి 05 ప్రభాతవార్త

మండలంలోని తమ్ముడపల్లి గ్రామపంచాయితీ పరిధిలో గల సర్వే నెంబర్ 50, 60, 59, 74, 73లో గల 42 ఎకరాల్లో అశోక్‌గౌడ్ అనే వ్యక్తి అక్రమ వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండా రాళ్ల పాతడం, రోడ్లు ఏర్పాటు చేసు _న్నారన్నారని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయంపై అధికారులు స్పందించి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఎంపీవో ఝాన్సీకి వినతిపత్రం అందజేశారు.



## పథకాలను అమలు చేయని ప్రభుత్వం

నడిగూడెం, జనవరి 05 ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని బిజెపి జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. ఫసల్ భీమా యోజన, ఆయుష్మాన్ భారత్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామీణ ప్రాంతంలో అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్న నేపథ్యంలో బిజెపి పార్టీకి ఆదరణ పెరగకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మోకాలడ్డుతుందన్నారు. రాష్ట్రంలో భవిష్యత్ బిజెపికే ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. గ్రామాల్లో బిజెపి పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయకుండా అడ్డుకుంటున్న విషయం రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. అదును చూసి గుణపాఠం చెబుతారన్నారు.

## విప్ బాల్క సుమన్‌కు వినతిపత్రం

ప్రభాతవార్త : ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో

కొత్తగా ఏర్పడిన మందమర్రి టోల్‌ప్లాజా వద్ద ప్రైవేటు విద్యాసంస్థల బస్సులకు టోల్‌టాక్స్ కలెక్టర్ చేస్తున్నారని, 20 కిలోమీటర్ల పరిధిలోని పాఠశాలల బస్సులు లోకల్ పరిధిలోకి వస్తాయి. లోకల్ పరిధిలోకి వచ్చే అన్ని రకాల వాహనాలకు టోల్ మినహాయింపు ఇచ్చేందుకు కృషిచేయాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో చెన్నూరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు రాపోల్ విష్ణు వర్ధన్ రావు, వారి బృంధం కలిసి వినతిపత్రం అందజేశారు. మంచిర్యాల, మందమర్రి పట్టణాల నడుంచి రోజుకు సుమారు 50 మంది విద్యాసంస్థల బస్సులు టోల్‌ప్లాజా అవతల ఉన్న గ్రామాల విద్యార్థులకు విధ్యనందిస్తున్నాయని, అతి తక్కువ ఫీజులతో ఉన్నత విద్యను అందించే ధ్యేయంతో మా బడ్జెట్ పాఠశాలలు పనిచేస్తున్నాయని, విద్యాసంస్థలకు నడిచే బస్సులు, కమర్షియల్ వెహికిల్స్ కిందికి రావని, అంతేకాకుండా విద్యార్థుల నుంచి అతి తక్కువ బస్సుఫీజు కలెక్టర్ చేస్తూ చక్కటి విద్యను అందిస్తున్నామని, కావున టోల్‌ప్లాజాకు 20 కిలోమీటర్లలోపు తిరిగే స్కూల్ బస్సులకు టోల్‌టాక్స్ మినహాయింపు ఇప్పించాలని విష్ణువర్ధన్ కోరారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియ ( ఎన్‌హెచ్‌ఏఐ) వివిధ ప్రాంతాలైన నిజామాబాద్, ఇతర ప్రాంతాలలో పాఠశాల బస్సులకు మినహాయింపు ఇస్తున్నారని బాల్క సుమన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సుమన్ వెంటనే టోల్ ప్లాజా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వారం రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల జాతీయ అధ్యక్షులు కుల భూషణ్ శర్మ పాల్గొని దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలను బాల్కసుమన్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్‌రావు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి శేషరావు, సాదుల మధుసూదన్, రాష్ట్ర నాయకులు కస్తూరి పద్మ చరణ్, దామెర్ల సిద్దయ్య, కోరం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు రాంవేణు, కరుణాకర్‌రెడ్డి, మాధవన్, పి.తిరుపతిరెడ్డి, సి.హెచ్.విక్రమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామా గ్రామాన బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపు సత్యనారాయణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ప్రతి బిజెపి కార్యకర్త గ్రామా గ్రామాన బిజెపి బలోపేతానికి కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపు సత్యనారాయణ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు ప్రజలకు అవగాహన కల్పించి రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపుకై కృషి చేయాలని చేయాలన్నారు. ఖచ్చితంగా ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ గెలుపు దిశగా నిలిచి జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, మండల ఇంచార్జి సాంబారి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు గుయ్య శ్రీశైల మల్లేష్, గడ్డం నీవన్, నాయకులు నాగరాజు, బండారి వెంకటేష్, సుదగోని శ్రీనివాస్, ఎర్ర రాజు, సాయన్న, భూమేష్, నరేష్, శ్రీను, భూమగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంను పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలి

### -ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంను పూరి_ స్థాయిలో నిర్మాణం చేపట్టాలని కోరుతూ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్‌రాజు, ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్యలు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పట్టణంలోని ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం గత నాలుగు సం.ల క్రితం ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి నిధుల ద్వారా నిరా ్మణం చేపట్టగా నిదులు సరిపోక అట్టి శిక్షణ కేంద్రం అసంపూర్తి దశలోనే ఉండిపోయిందని ఇట్టి శిక్షణ కేంద్రంకు నిధులు కేటాయించి పూర్తి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండలాధ్యక్షుడు జరుపుల గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి సుదిగారాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ ఐడిసి చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాలచారి

ముధోల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (టిఎస్ఐడిసి) చైర్మెన్‌గా మాజీ కేంద్ర మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సముద్రాల వేణుగోపాలచారి గురువారం హైదరాబాద్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, నాయకులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో అనుభవం ఉన్న వేణుగోపాలచారికి కీలకమైన ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ పదవి లభించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో మాజీ జడ్పి చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ముధోల్ మాజీ ఎంపిటిసి పోతన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడిఏ పీవోను కలిసిన నాయకులు

జైనూర్,ప్రభాతవార్త :



ఊట్నూర్ ఐటిడిఏ కార్యాలయంలో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్ రావు నాయకులతో కలిసి ఐటీడీఏ పీవోను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీటీడివో దిలిప్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడావి భీంరావు, నాయకులు ఉన్నారు.

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

*కనగల్, జనవరి 05 (ప్రభాతవార్త)*



రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మోటార్ వెహికల్ యాక్టు 2019ను సవరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వీరయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్‌లు డిమాండ్ చేశారు. గురువారం రవాణా రంగ యాత్ర మండలానికి చేరిన సందర్భంగా వారికి ట్రాన్స్‌పోర్టు కార్మికులు స్వాగతం పలికి వినతిప త్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రా ష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది రవాణా రంగ కార్మికులు ఉన్నారని, ప్రధమంగా ఆటో, లారీ, జీపు, కారు, స్కూల్ బస్సులుగా ఉండే వాహనాలపై డ్రైవర్లుగా ఉన్నారన్నారు. వీరి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోగా వివిధ రకాల వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా వారికి కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అనువైన చోట అడ్డాలు ఏర్పాటు చేసి వారికి మౌళిక సదుపాయాలు కల్పించాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, రవాణా రంగ కార్మికులు ఎలుగు యాదగిరి, పాలకూరి అంజయ్య, విక్రమ్, ప్రభాకర్, జానీ, అక్రమ్, మల్లిఖార్జున్, లింగయ్య, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## సాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన రఘుమారెడ్డి

*చిట్యాల రూరల్, జనవరి 05 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా డాక్టర్ ఈడిగ ఆంజనేయగౌడ్ ఇటీవల నియ మితులయ్యారు. గురువారం హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడి యంలో జరిగిన పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో మండలం లోని వెలిమినేడు చెందిన తెలంగాణ సింగిల్‌విండో డైరెక్టర్స్ ఫోరం చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, గుండ్రాంపల్లికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొడిగె అంజయ్యగౌడ్‌లు పాల్గొన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆంజనేయగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం కెసిఆర్‌తో కూడిన ఆంజనేయగౌడ్ చిత్రపటాన్ని బహుకరించారు. మా సహచర విద్యార్థి ఉద్యమ నాయకునికి రాష్ట్ర క్రీడా చైర్మన్ పదవి కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కిట్స్‌లో టాస్క్ శిక్షణా తరగతులు

*కోదాడ టౌన్, జనవరి 05 (ప్రభాతవార్త)*



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో బిటెక్ ద్వితీయ సంవత్సరం ఈసీఈ, సివిల్ విభాగం విద్యార్థులకు శిక్షణా తర గతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. టాస్క్ నిపుణులు బి. మధు ఆధ్వర్యంలో విద్యార్థినిలకు రీజనింగ్, అర్థమేటిక్ వంటి వివిధ పోటీ పరీక్షలలో అవసరమయ్యే పద్ధతులను విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకాడమిక్ డైరెక్టర్ నాగార్జునరావు, టాస్క్ కళాశాల కోఆర్డినేటర్ స్రవంతి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*మర్రిగూడ, జనవరి 05 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన కొలు గ్గలపల్లి మంగమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న శ్రీ పగడాల ముత్తయ్య కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, కిషన్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బస్‌పాస్ క్యాంపు

*కోదాడ రూరల్, జనవరి 05 (ప్రభాతవార్త)*

కోదాడ నియోజకవర్గ ఆర్టీసి డిపో పరిధిలోని మునగాల మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 7 నుండి 21 వరకు బస్‌పాస్ క్యాంపులు నిర్వహిస్తున్న ట్లు డిపో మేనేజర్ తెలిపారు. 7న కలకోవ, 9న మాధవరం, 10న నర్సింహులగూడెం, 11న రేపాల, 12న రామసముద్రం, 13న బరాఖత్‌గూడెం, 16న మునగాల, 17 నారాయణగూడెం, 18న ముకుందాపురం, 19న గణపవరం, 20న ఆకుపాముల, 21న తాడువాయి, వెంకట్రాంపురం గ్రామాల్లో క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జీరాక్స్, పాస్‌ఫోటోలతో వచ్చి బస్‌పాస్‌లు పొందవచ్చన్నారు.

## రెడ్డిబావిలో 'దివీస్' ఉచిత మెగా పశువైద్య శిబిరం

*చౌటుప్పల్, జనవరి 5 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామ పంచాయతీలోని రెడ్డిబావిలో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని సర్పంచు పెద్దిటి హేమలత చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారులు డా॥శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పశువులకు ఉచిత వైద్యం చేసి దివీస్ యాజమాన్యం సమకూర్చిన ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచు హేమలత మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలలు, మూగ జీవాల సంక్షేమానికి అందిస్తున్న తోడ్పాటు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు గోదుమగడ్డ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## బాలికల గురుకులంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జనవరి 5 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్‌లోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక రోజు పాటు విద్యార్థినీలు అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి పలువురి మన్ననలను పొందారు. డిఇఓగా కె.చైతన్య, సెక్రటరీగా కె.తేజస్విని, డిప్యూటీ సెక్రటరీగా ఎం.పూజిత, ప్రిన్సిపల్‌గా బి.హర్షిత, ఎటిపిగా టి.నవ్యలు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీలను ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు.

# వరంగల్ బిజెపి బహిరంగ సభను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, జనవరి 5 (ప్రభాతవార్త)*



రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిజెపి మునుగోడు ప్రభారి ఎం.అంజయ్య యాదవ్ కోరారు. ఈ నెల 7న వరంగల్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి.నడ్డా వస్తున్న సందర్భంగా చౌటుప్పల్, నారాయణపురం మండలాల పార్టీ పదాధికారులు, ముఖ్య నాయకులతో గురువారం చౌటుప్పల్‌లో సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభకు అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు, అభిమానులను తరలించాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి అసెంబ్లీ అధ్యక్షులు దూడల భిక్షంగౌడ్, ఖమ్మం జిల్లా ఇంచార్జీ కడగంచి రమేష్, బందారు లింగస్వామి, నారాయణ యాదవ్, రామనగోని శంకర్, దోనూరి వీరారెడ్డి, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, జక్కలి విక్రమ్, మిర్యాల రవి, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, పాలకూర్ల జంగయ్య, ఉబ్బు వెంకటయ్య, బచ్చనగోని దేవేందర్, పోలోజు శ్రీధర్‌బాబు, భాస్కర నర్సింహా, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఆత్కూరి గిరి, వెంకటాచారి, మొగుదాల రమేష్, ఆత్కూరి రాములు, భాస్కరాచారి, కట్ట కృష్ణ, ఉబ్బు బుచ్చయ్య, తడక సురేఖ, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, శక్తి కేంద్రాల ఇంచార్జీలు తదితరులున్నారు.

## పొర్లగడ్డతండా రోడ్డును పరిశీలించిన సిపిఎం నాయకులు

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 5 (ప్రభాతవార్త)*

బండలేమూరు-పొర్లగడ్డతండా రోడ ఉడకు తాత్కాలిక నిర్మాణం కింద రూ.24 లక్షలతో నిర్మించిన రోడ్డు నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, నెలల వ్యవధిలోనే చెడిపోయిందని మాజీ సర్పంచు పోచమోని కృష్ణ ఆరోపించారు. కృష్ణ ఆధ్వర్యంలో గురువారం రోడ్డును పరిశీలించారు. శిధిలమైన రోడ్డుపై నడవాలంటే ఇబ్బందికరంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెడిపోయిన రోడ్డును సరి చేయాలనా న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు వీరయ్య, మాజీ ఎంపిటిసి వెంకటేశం, కిషన్ నాయక్, శ్రీను తదితరులున్నారు.



# కృష్ణా- గోదావరి పవర్ ప్లాంట్‌కు ఒకే చెప్పిన జనం

**- ఉపాధి కల్పించాలి .. అభివృద్ధికి పాటుపడాలి**

**- ప్రజాభిప్రాయ సేకరణలో ముక్తకంఠంతో కోరిన ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు**



దామరచర్ల జనవరి 5 ప్రభాతవార్త

పరిశ్రమలు వస్తాయంటే స్వాగతిస్తాం..కానీ మా బిడ్డలకు ఉద్యోగావకాశాలు కల్పించాలి..గ్రామాల అభివృద్ధికి యాజమాన్యం కృషి చేయాలంటూ గురువారం దామరచర్ల మండలంలోని వాడపల్లి, ఇర్కిగూడెం గ్రామాల మధ్య ఏర్పాటు చేయనున్న కృష్ణా- గోదావరి ధర్మల్ పవర్ ఫెర్రో యుటిలిటీస్ ప్లాంట్ కోసం జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, పర్యావరణవేత్తలు ముక్తకంఠంతో ఆమోదం తెలిపారు. 138 మెగావాట్ల విద్యుత్ సామర్ధ్యంతో ఏరా ్పటుచేసే ధర్మల్ విద్యుత్‌ప్లాంట్, ఫెర్రో సిలి కాన్, సిలికాన్ మాంగనీస్, స్పాంజ్ ఐరన్, దుక్క ఇనుము, దాని అనుబంధ ఉత్పత్తులను ఏరా ్పటు చేసేందుకురూ.720కోట్ల వ్యయంతో 69.85 హెక్టార్లలో ఏర్పాటు చేయనున్న కర్మాగారం గతంలోనే 2009లో మొట్టమొదట కేవలం ధర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ఇర్కిగూడెం, వాడపల్లి గ్రామాలనుండి భూములను కొనుగోలు చేశారు. ఆ తర్వాత కొంతకాలానికే అనివార్య కారణాల వలన నిర్మాణాలు సగంలోనే నిలిచిపోయాయి. తిరిగి అదే స్థానంలో ధర్మల్ పవర్‌తోపాటు మరికొన్ని ఫెర్రో ఉత్పత్తుల అనుబంధ ఫా ్యక్టరీని ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం పూను కుంది. దీనికోసం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ ్య క్షతన ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణకు స్థానిక ఎమ్మెలే ్య ఎన్.భాస్కర్‌రావు,మండలంలోని ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్దఎత్తున హాజరయా ్యరు.

**పారిశ్రామిక కారిడార్ చేయడమే లక్ష్యం ..ఎన్.భాస ్కర్‌రావు**

ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ తన నియోజకవర్గాన్ని పారిశ్రామిక కారిడార్‌గా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఉన్న అనేక పరిశ్రమలతోపాటు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి ధర్మల్ పవర్‌ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు అతి పెద్దదైన కృష్ణా - గోదావరి ప్లాంట్ కూడా ఏర్పాటు చేయడం పారిశ్రామికాభివృద్ధికి మార్గం సుగమం అయిందని అన్నారు.ఫ్యా క్టరీ ఏర్పాటువలన ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. యాజమాన్యం సమీప గ్రామాల నిరుద్యోగుల కే మొట్ట మొదటి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు ఆధునిక టెక్నాలజీ వినియోగించి కాలు ష్యం ఎక్కువ రాకుండా చర ్యలు చేపట్టాలన్నారు. పక్కనే ఉన్న కృష్ణానది పరివాహక ప్రాంతం కలుషితం కాకుండా చూడాలన్నారు. రైతుల భూములకు మార్కెట్ ధర చెల్లించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ఖచ్చితంగా సహకరించా లని కోరారు. యాజమాన్య ం ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజా వ్యతిరేకత వస్తుందని అన్నారు. అనేక మంది పారిశ్రామిక వేత్తలు ఈ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తితో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరా ్యలగూడ ఆర్డీవో చెన్నయ్య, పిసిడి అధికారి సురేష్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, కె.వీరకోటిరెడ్డి, ఎండి.యూసుఫ్, కొండూటి మాధవి, గోవిందమ్మ, రాయికింది సైదులు తదితరు లు పాల్గొన్నారు.

## నేడు గట్టుప్పల్‌కు కెటిఆర్ రాక

చండూరు/గట్టుప్పల్,5జనవరి, ప్రభాతవార్త:

శుక్రవారం మద్యాహ్న3గంటలకు గట్టుప్పల్‌లో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,, మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వస్తున్నారని , తేరటుపల్లి గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో రావాలని పార్టీ నాయకులు కోరారు.

## పోలీస్ స్టేషన్ తనిఖి చేసిన డిఎస్పీ

చింతపల్లి,5జనవరి,ప్రభాతవార్త:



చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను గురువారం దేవరకొండ డిఎస్పీ నాగేశ్వర్‌రావు తనిఖి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి బధ్రత పరిరక్షణలపై నాంపల్లి సిఐ విఠల్‌రెడ్డి, చింతపల్లి ఎస్ఐ రమేష్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు , సలహాలు ఇచ్చారు. ఠానాలో కేసులకు సంబందించి రికార్డులు పరిశీలించారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదులు పరిష్కరించాలని , శాంతి బధ్రతలు కాపాడే విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచించారు. నేడు జరుగుతున్న సైబర్ క్రైం, అంతర్జాల మోసాలతో పాటు రకరకాల మోసాలు జరుగుతున్నాయని వీటిపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. చింతపల్లి ప్రధాన రహదారి కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిపైఅప్రమత్తంగా ఉండాలన్నారు.

## డబల్‌బెడ్ రూం ఇండ్ల దరఖాస్తులు పరిశీలించిన తహాశీల్దార్

నాగారం, జనవరి 05, ప్రభాతవార్త:



నాగారం మండల పరిధిలో ఢికొత్తపల్లి వర్ధమానుకోట గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం స్వీకరించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల దరఖాస్తులను గురువారం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసి గ్రామసభలో తాసిల్దార్ హరిచంద్రప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధమానుకోట గ్రామంలో పూర్తి అయిన 50 డబల్‌బెడ్‌రూం ఇండ్లకు 158 దరఖాస్తులు రాగా అందులో మూడు దరఖాస్తులను తిరస్కరించినట్లు తెలిపారు. అదేవిధంగా డికొత్తపల్లి గ్రామంలో 75 డబల్‌బెడ్‌రూం ఇండ్లకు 260 దరఖాస్తులు రాగా అందులో రెండు దరఖాస్తులను తిరస్కరించినట్లు తెలిపారు. డబల్‌బెడ్ రూం ఇండ్ల పంపకాల్లో రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డును ప్రామాణికంగా తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు డబల్‌బెడ్ రూం లో అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బోయిని శోబ లింగమలు, యారాల నరసింహారెడ్డి, ఎంపీటీసీలు ఈరేటి స్వప్న అంజి, వడ్డే పరుశరాములు, ఉపసర్పంచ్ ఈదుల కిరణ్, ఆర్ఐ లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ఉప్పలయ్య, పంచాయితీ సెక్రెటరీలు కొమ్ము అరుణ్‌కుమార్, చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది అనిత స్వరూప, రాజు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వికలాంగుల బస్‌పాస్‌మేళా

చిట్యాల,5జనవరి,ప్రభాతవార్త:

ఆర్‌టిసి ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత బస్ పాస్ మేళాను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు , 3వేల రూపాయల వికలాంగుల ఫించన్ పొందేవారు ఈ పాస్ అర్హులని, తెలిపారు. అభ్యర్థులు 2సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జీరాక్స్‌లు,ఒకఫోటటో ,50 రూపాయలు చెల్లించి బస్ పాస్ పొందవచ్చని తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి**

సూర్యాపేట, జనవరి 05, ప్రభాతవార్త:

ప్రజల, ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ నెల 8 నుండి 10 వరకు రాష్ట్ర రాజధానిలో జరగబోయే టియుడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ని మంత్రి గురువారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోనప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్యయాదవ్, కోశాదికారి బొజ్జ ఎడ్వర్డ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పెద్దింటి శ్యాంసుందర్‌రెడ్డి, కోశాదికారి పగిల్ల శేఖర్, రాష్ట్ర నాయకులు చల్లా చంద్రశేఖర్, జిల్లా నాయకులు ఊటుకూరి



రవీందర్, రాపర్తి కేశవ్, నాగేందర్, బంధు శ్రీదర్, మధు, రాజు, కనుకు రవి, మామిడి శ్రవణ్, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

కోదాడ రూరల్, జనవరి 05 ప్రభాతవార్త



సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిలుకూరు మండల కట్టకొమ్ముగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 మంది ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో గత ఎనిమిది సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుండి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో నియోజకవర్గ అభివృద్దిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొ ండా సైదయ్య, మాజీ ఎంపిపి బజ్జూరు వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసి భట్టు శివాజినాయక్, అనంతుల సైదయ్య, పాయిలి కోటేశ్వరరావు, తిపిరిశెట్టి బసవయ్య, యూత్ మండల అధ్యక్షుడు గన్నా అశోక్, వెంకటరమణ, వేముల పుల్లారావులతో పాటు పార్టీలో చేరిన వారు పాల్గొన్నారు.